

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 26 | జూలై | 2025 | పేజీలు : 17


భద్రకాళి దేవాలయానికి

## పోటెత్తిన భక్తులు

అమ్మవారిని దర్శించుకుని చీరలు సమర్పించి ఒడి బియ్యం పోసిన మహిళ భక్తులు



2లో

## కోటగుళ్లకు శ్రావణ శోభ

తొలి శుక్రవారం స్వామివారికి ప్రత్యేక పూజలు

భారీగా తరలివచ్చిన భక్తులు

స్వామివారికి రుద్రాభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ



2లో

## భూపాలపల్లిలో ఆక్టోపస్, పోలీస్‌ల మాక్ డ్రిల్

జిఎం కార్యాలయ ప్రాంగణంలో కొనసాగిన మాక్ డ్రిల్



2లో




# మామునూరుకి మహర్దశ

సాకారం కానున్న వరంగల్ ఎయిర్ పోర్ట్

205 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం

1000 ఎకరాలలో నిర్మించనున్న ఎయిర్ పోర్ట్

మామునూర్ బ్రౌన్ ఫీల్ ఎయిర్ పోర్ట్

భూ సేకరణకు మార్గం సుగమం

భూ సేకరణ అనంతరం మొదలుకానున్న పనులు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జూలై 25, మేజర్ న్యూస్ సూర్య...

మామునూరు ఎయిర్ పోర్టు నిర్మాణ పనుల్లో భాగంలో రేవంత్ సర్కార్ కీలక ముందడుగు వేసింది. నిర్మాణ ప్రాజెక్టులో భాగంగా అవసరమైన 253 ఎకరాల భూసేకరణకు రూ.205 కోట్ల నిధులను విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నిధులతో విమానాశ్రయ విస్తరణకు అవసరమైన రన్ వే, టెర్మినల్ బిల్డింగ్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ), నావిగేషనల్ ఇన్స్ట్రుమెంట్ ఇన్స్టలేషన్ వంటి నిర్మాణాలు చేపట్టనున్నారు. వరంగల్లోని మామునూరు విమానాశ్రయం గతంలో కొన్నేళ్ల క్రితం మూసివేతకు గురైన విషయం తెలిసిందే. దానిని పునరుద్ధించేందుకు తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోంది. ఇప్పటికే ఈ విమానాశ్రయ పరిధిలో 696 ఎకరాల భూమి ఉండగా, ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అదనంగా 253 ఎకరాలు మిగతా 2లో..


నేటి దినపత్రిక సూర్య 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

www.suryaa.com

కాటారం మండల ప్రజలకు, అధికారులకు, నాయకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, సూర్య యాజమాన్యానికి, పాత్రికేయులకు, ప్రకటన కర్తలకు మరియు పాఠకులకు

నేటి దినపత్రిక సూర్య - 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

మండల వ్యవసాయ అధికారి

కాటారం మండలం

# మామునూరుకి మహర్దశ

మొదటి పేజీ తరువాయి..

అవసరమని మార్చి నెలలో గుర్తించింది. భూసేకరణ ప్రక్రియలో నక్కలపల్లి, గుంటూరుపల్లి, గాడిపల్లి గ్రామాలకు చెందిన 233 మంది రైతులకు సంబంధించిన భూములను గుర్తించిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ ప్రాజెక్టు వేగవంతం చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారు. జీఎంఆర్ సంస్థ విధించిన 150 కిలోమీటర్ల దూర నిబంధన సడలించడంతో ఈ ప్రాజెక్టుకు అడ్డంకులు తొలగాయి. ఈ విమానాశ్రయం ఏ-320 రకం విమానాల కోసం ఇన్స్ట్రుమెంట్ ఫ్లైట్ రూల్స్ (ఐఎస్ఆర్) సామర్థ్యాలతో అభివృద్ధి చేస్తున్నట్టు ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ నిధులతో భూసేకరణ ప్రక్రియ వేగవంతం కానుంది. 30 నెలల్లో టెర్మినల్స్, రన్ వే విస్తరణ పనులు పూర్తయ్యే అవకాశం ఉంది. ఈ అభివృద్ధి వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారిస్తున్నారు. అదనంగా, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు సమీపంలో ఉన్న విమానాశ్రయం పరిశ్రమల విస్తరణకు, రియల్ ఎస్టేట్ రంగ అభివృద్ధికి దోహదపడనుంది. హైదరాబాద్లో కనెక్టివిటీ కోసం నాలుగు లేన్ల రోడ్డు ప్రతిపాదనలు కూడా ఉన్న సంగతి తెలిసిందే. వరంగల్ విమానాశ్రయం రాకతో జిల్లా పెట్టుబడులను ఆకర్షిస్తుందని, ఉపాధి అవకాశాలను సృష్టించే అవకాశం ఎక్కువగా ఉంది.




అలాగే కనెక్టివిటీని మెరుగుపరుస్తుందని పలువురు భావిస్తున్నారు. మెరుగైన విమాన ప్రయాణ సౌకర్యాలు వాణిజ్యం, పర్యాటకాన్ని పెంచుతాయి. జిల్లాను పరిశ్రమలు, వ్యాపారాలకు ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మారే అవకాశం ఎక్కువగా ఉంది.



## భద్రకాళి దేవాలయానికి పోటెత్తిన భక్తులు

**అమ్మవారిని దర్శించుకున్న ములుగు కలెక్టర్ దివాకర్ టీఎస్, తెలంగాణ మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర్లు, మీడియా మేనేజర్ శైలేశ్వర్ రెడ్డి, ఓ ఎస్ డి రెహమాన్**



హనుమకొండ , జూలై 25, మేజర్ న్యూస్ సూర్య: శ్రావణ మాసం శుక్రవారం సందర్భంగా శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకోవడానికి దేవాలయానికి భక్తులు పోటెత్తారు. భక్తులు భక్తిశ్రద్ధలతో ఓడిబియ్యం పోసి అమ్మవారికి చీరలు సమర్పించారు. ఉదయం నుండి అమ్మవారి దర్శనానికి బారులు తీరారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూలైన్లు, మంచినీరు, ప్రసాద వితరణ ఏర్పాట్లు ఆలయ కమిటీ పర్యవేక్షించింది. అమ్మవారిని ములుగు జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర టి.ఎస్. ఐ.ఏ.ఎస్ కుటుంబ సమేతంగా విచ్చేసి దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన కలెక్టర్ ఆలయ ధర్మకర్తలు ఘనస్వాగతం పలికారు. పూజానంతరం అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. అదేవిధంగా అమ్మవారిని తెలంగాణ మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర్లు, మీడియా మేనేజర్ శైలేశ్వర్ రెడ్డి, ఓ ఎస్ డి రెహమాన్ , తిన్న శివకుమార్, ఐ జె యు వరంగల్ జిల్లా అధ్యక్షుడు రామ్ చందర్ లు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ అనంతరం అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రములు అందజేశారు

## రాష్ట్ర మున్నూరుకాపు సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి గా శ్రీనివాసరావు



గణపురం రూరల్ జులై 25 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రానికి చెందిన జంగిలి శ్రీనివాసరావు ను రాష్ట్ర మున్నూరుకాపు సంఘం కార్యనిర్వాహ కార్యదర్శి గా రాష్ట్రా మున్నూరుకాపు సంఘం గౌరవ అధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర(రాజసభ సభ్యులు) రాష్ట్ర అధ్యక్షులు పుట్టాం పురుషోత్తమ రావు నియామక పత్రం శ్రీనివాసరావుకు శుక్రవారం అందజే శారు. ఈ సందర్భంగా పురుషోతమ రావు మాట్లాడుతూ సంఘానికి ఎంతో సమయం వెచ్చించి పాటుపడే వ్యక్తి శ్రీనివాసరావని అన్నారు అందరు తమ సామాజిక వర్గం కోసం కొంత సమయాన్ని కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమం లో మాజీ విప్ వినయభాస్కర్ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## కోటగుళ్లకు శ్రావణ శోభ



గణపురం,జూలై 25 మేజర్ న్యూస్ సూర్య:కోటగుళ్ళకు శ్రావణ మాస శోభ సంతరించుకుంది.శ్రావణ మాస మొదటి శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకొని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళ లో పూజా కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ప్రారంభించారు. అనంతరం నందీశ్వరుడు, గణపేశ్వరునికి పంచామృతాలతో రుద్రాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం స్వామి వారిని పట్టు వస్త్రాలతో వివిధ రకాల పూలమాలతో కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంక రించారు. ఈ సందర్భంగా మహిళలు భవానీ మాతకు చీరే సారే, ఓడి బియ్యం సమర్పించి పూజలు నిర్వహించారు. అనంతరం తులసి, మారేడు, ఉసిరి, తెల్ల జిల్లేడు, మేడి, నాగదేవుని పుట్ట వద్ద దీపాలను వెలిగించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. శ్రావణమాసం తొలి శుక్రవారం కావడంతో పెద్ద సంఖ్యలో వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి స్వామివారికి పూజలు నిర్వహించారు.





## భూపాలపల్లిలో ఆక్టోపస్, పోలీస్‌ల మాక్ డ్రిల్

### జిఎం కార్యాలయ ప్రాంగణంలో కొనసాగిన మాక్ డ్రిల్

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూలై 25 మేజర్ న్యూస్: భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి జిఎం కార్యాలయంలో ఆక్టోపస్ దళాలు, భూపాలపల్లి పోలీస్ సంయుక్తంగా మాక్ డ్రిల్ నిర్వహించారు. తీవ్రవాదులు లేదా ఉగ్రవాదులు దాడి చేస్తే, ఆ సమయంలో సమర్థవంతంగా తిప్పికొట్టేందుకు ప్రజలను అప్రమత్తం చేయడం కోసం ఈ మాక్ డ్రిల్ ఉపయోగపడతాయని, భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు ఎదురైనా తెలంగాణ పోలీస్ సమర్థవంతంగా తిప్పికొట్టేందుకు సిద్ధంగా ఉందని, ఎవరైనా అనుమానితుల వ్యక్తులు కనిపిస్తే, వారి సమాచారాన్ని వెంటనే 100 కి డయల్ చేసి తెలుపాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆక్టోపస్ దళాల అధికారులు డి.ఎస్.పి వీర రాజు, ఇన్స్పెక్టర్ నరసింహా రావు, మిగతా ఆక్టోపస్ సిబ్బంది భూపాలపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



## ప్రజల్లో పోలీసుల పట్ల గౌరవ మర్యాదలను పెంపొందించాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 25, మేజర్ న్యూస్ సూర్య: ప్రజలకు నిజాయితీతో సేవలందిస్తే సమాజంలో పోలీసుల పట్ల గౌరవ మర్యాదలు పెరుగుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎస్సైలుగా పదోన్నతి పొందిన శివ కుమార్, వి. నర్సయ్య, వి. చంద్రమౌళి, ఆర్. ఎస్. శర్మ, సాంబయ్యలు శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై నక్షత్రాలను అలంకరించి అభినందనలు తెలిపారు. అనంతరం సీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసుల పట్ల భరోసా నమ్మకాన్ని కలిగించడంతో పాటు, నిరుపేద ప్రజలకు పోలీస్ అధికారులు అండగా నిలవాలని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పదోన్నతి పొందిన ఎస్ఐలకు సూచించారు.

## సీపీని మర్యాద పూర్వకంగా కలసిన మట్టెవాడ ఇన్స్ స్పెక్టర్ కరుణాకర్




హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 25, మేజర్ న్యూస్ సూర్య: మట్టెవాడ ఇన్స్ స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన కరుణాకర్ శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు.



### వైద్యశాఖ అధికారులు ఫీవర్ సర్వే చేపట్టాలి

### త్రాగునీటిని క్లోరినేషన్ చేయిస్తూ ఆయా తేదీలను రిజిస్టర్ లలో నమోదు చేయాలి

### పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

జనగామ జిల్లా ప్రతినిధి, జూలై 25, మేజర్ న్యూస్ సూర్య: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వైద్యశాఖ అధికారులు ఫీవర్ సర్వే చేపట్టాలని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన వీడి యో కాన్ఫరెన్స్ లో హైదరాబాదు నుండి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఉన్నతాధికారులు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, డైరెక్టర్ సృజన లతో కలిసి జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. జిల్లా నుండి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ , జిల్లా పరిషత్ సీఈవో మాధురిషా లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపధ్యంలో జిల్లాలో సీజనల్ వ్యాధుల పట్ల తీసుకుంటున్న చర్యలను అందుకు చేపడుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు.అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రధానం గా వైద్యశాఖ, పంచాయతీ శాఖ అధికారులు సంయుక్తంగా సమన్వయంతో క్షేత్రస్థాయిలో మారుమూల గ్రామాలలో పర్యటించాలన్నారు. వైద్య అధికారు లు ఫీవర్ సర్వే చేపట్టాలని గ్రామపంచాయతీ అధికారులు శానిటేషన్ పై నిరంతరం దృష్టి పెడుతూ పారిశుద్ధ్యం మెరుగు పరచాలన్నారు. డ్రైనేజీలు శుభ్రపరచాలని, ఖాళీ ప్రదేశాలలో నిలువ ఉన్న నీటిని తక్షణం తొలగించాలని, వీలు కాని ప్రదేశాలలో మురుగు నీటిలో ఆయిల్ బాల్స్ వేయించాలని తెలిపారు. జ్వరాలు రాకుండా దోమ లార్వా పెరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి ఇంటిలోనూ వర్షపు నీరుకాని, గ్రామపంచాయతీ సరఫరా చేసిన నీరు కానీ నిలువ ఉంచరాదని, నీరునిలువ చేసుకున్న వాటిపై మూతలు పెట్టి భద్రపరుచుకోవాలన్నారు. డ్రై డే చేపట్టి, కొబ్బరి బోండాలు, పాడైన కూలర్లు, పాత టైర్లు తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని అందుకు ప్రజలకు అవగాహన పరచాలన్నారు. అపరిశుభ్రత ఉన్నచోట శుభ్రపరుస్తూ బ్లీచింగ్ చల్లించాలని, దోమలు ఉన్నచోట ఫాగింగ్ చేపట్టాలన్నారు.మురుగు కాలువలలో దోమలు పెరగకుండా స్ప్రే చేయించాలని పేర్కొన్నారు. త్రాగునీటి సరఫరా లో పైపులైన్ల లీకేజీ గుర్తించాలని, మరమ్మతులు ఉంటే తక్షణం చేపట్టాలన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులను శుభ్రపరచి త్రాగునీటిని క్లోరినేషన్ చేయించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. పనుల వివరాలను ప్రతిరోజు రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. గ్రామ పంచాయతీ అధికారులు వర్షాలు కురుస్తున్నందున విష పురుగులు సంచరించకుండా చెత్త చెదారం తొలగింప చేస్తూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అధికారులను అప్రమత్తం చేశామని, వర్షాలు నిరంతరంగా కురుస్తున్నందున కార్యకలాపాలను ముమ్మరంగా చేపడుతున్నామన్నారు. చెత్తాచెదారం తొలగిస్తూ అవసరమైన చోట వనమోత్సవాన్ని చేపట్టి మొక్కలు నాటిస్తున్నామన్నారు.వసతి గృహాలు, పాఠశాలలు, వైద్యశాలల్లో పర్యవేక్షణలు చేపడుతున్నామని తెలిపారు. డ్రై డే కార్యక్రమాలను నిరంతరంగా చేపడుతూ ప్రతి ఇంటిలోనూ వర్షపు నీటి నిల్వలు లేకుండా ప్రజలకు అవగాహన పరుస్తున్నామన్నారు.వైద్యశాలల్లో మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ శాఖ అధికారిణి స్వరూప, వైద్య శాఖ అధికారి మల్లికార్జున్ రావు, మిషన్ భగీరథ అధికారి శ్రీకాంత్, పంచాయతీరాజ్ ఇంజనీర్ శ్రీనివాసరావు లు తదితరులు పాల్గొన్నారు.

# నాయకుల అండతో విజృంభిస్తున్న ఇసుక బకాసురులు

### ఇందిరమ్మఇండ్లను సాకుగా వాడుకుంటున్నవైనం

### మైనర్ల చేతిలో ట్రాక్టర్లు....ప్రాణభయంతో ప్రజలు

నెల్లికుదురు జులై 25మేజర్ న్యూస్(సూర్య): రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా తీసుకోవచ్చిన ఇందిరమ్మ ఇండ్లపేరుతోనాయకులఅండతో విజృం భిస్తూన్నారని ప్రజలువాపోతున్నారు.మండలంలోని పలు గ్రామాలలోని శివారుఆకేరువాగులో అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతూరాత్రి పగలు తేడా లేకుండా, మితిమీరినవేగంతో మైనర్లను డ్రైవర్లుగా పెట్టి ఇసుక తరలి స్తున్నారు. కూపన్లులేకున్నా అధికారులనుపట్టించుకోకుండానాయకులఅండతో నెంబర్లు లేని బండ్లలోమైనర్ డ్రైవర్లను వాడు కుంటూగ్రామాలలో నిగల్లీలను అస్తవ్యస్తం చేస్తూసొమ్ము చేసుకుంటున్నారనిప్రజలు వాపోతున్నారు. అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లువెళ్తున్న దారిలోగుంతలు ఏర్పడివీధుల్లో నడ వడానికివీలు లేకుండాపోతుందనికాలనీవాసులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. అధికారుల చొరవతో ఇప్పటికైనాఅక్రమ ఇసుక రవాణా అరికట్టే చర్యలు తీసుకోవాలనిలేనట్లయితే ప్రజలు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటారని అన్నారు. ఇసుక దళారులుధ్వంసంచేసినరోడ్డుపైనాట్లతో నిరసన వ్యక్తం చేసిన రైతులు.మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలోఆకేరు వాగు నుండి ఇసుకతరలిస్తున్నదారిలో గ్రామ రైతులు వ్యవసాయపనుల నిమిత్తంవెళ్లడానికి వీలు లేకుండా ట్రాక్టర్లతోదారిని అస్తవ్యస్తంగా చేశారనికనీసం నడవడానికి వీలు లేకుండా చేయడంతో గ్రామ రైతులువ్యవసాయ కూలీలు వరి నాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు





చేసినప్పటికీ ప్రయోజనం చేకూరలేదనిఆవేదన వ్యక్తపరుస్తూఈ సమస్య కలెక్టర్ దృష్టికి చేరి,రైతులకు న్యాయం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు బోల్లుమురళి,బొల్లు రమేష్, తాళ్ల ఆదిరెడ్డి,శ్రీపాల్ రెడ్డి,వెంకట్ రెడ్డి,రాములు తదితరులు ఉన్నారు.



## మత్తు పదార్థాల నివారణకు చర్యలు

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, జూలై 25, మేజర్ న్యూస్ సూర్య: మత్తు పదార్థాలను నివారించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలిసి జిల్లాస్థాయి నార్కోటిక్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల నియంత్రణ, నషాముక్త భారత్ లో భాగంగా చేపడుతున్న చర్యలపై కలెక్టర్ సమీక్షించారు. పోలీస్, విద్యా, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులు సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి మత్తు పదార్థాలతో జరిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ముఖ్యంగా యువత లో చైతన్యం తేవాలన్నారు. డి అడిక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని , కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాల కార్మికులు గంజాయి వినియోగించకుండా గట్టి నిఘా ఉంచాలని తెలిపారు. సమీక్ష సమావేశంలో జెడ్పి సీఈవో రామిరెడ్డి, డిఇఓ జ్ఞానేశ్వర్, డిడబ్ల్యు ఓ రాజమణి, డిఎం హెచ్ ఓ సాంబశివరావు , పోలీసు, నార్కోటిక్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్ఎస్ స్టేడియాన్ని పరిశీలించిన కలెక్టర్

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 25, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియాన్ని శుక్రవారం కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్టేడియాన్ని పరిశీలించారు. జేఎన్ఎస్ స్టేడియంలోని వసతి సౌకర్యాలను కలెక్టర్ డివైఎస్ఓ అశోక్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. మొదటగా అథ్లెటిక్ ట్రాక్ ను పరిశీలించారు. అనంతరం బాలబాలికల హాస్టల్ గదులను తనిఖీ 5:46 ఇఋ, 25/7/2025 గ్చిట్చ్ఝజ్ఞు ౖఱుటజ్ౘ్టజ్చిరుఖు ఖీయుడ్చ్త: చేశారు. స్టేడియంలోని మేస్ హాస్టల్ ను, గ్యాలరీలను పరిశీలించారు. జేఎన్ఎస్ స్టేడియంలో క్రీడా వసతుల గురించి అడిగి తెలుసు కున్నారు. అలాగే హనుమకొండ జేఎన్ఎస్ లో త్వరలో ఏర్పాటు చేసే తాత్కాలిక స్పోరట్స్ స్కూల్ సౌకర్యాల ఏర్పాటుపై ఆరా తీశారు. కార్యక్రమంలో హనుమకొండ జిల్లా యువజన క్రీడా అధికారి గుగులోతు అశోక్ కుమార్, ఇంజనీరింగ్ అధికారులు, కోచ్ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# సీజనల్ వ్యాధులు రాకుండా అవగాహన కల్పించాలి

### క్యాంపు లను నిర్వహించాలి

### వైద్యులు అందుబాటులో ఉండాలి

### సరిపడా మందుల నిల్వలు ఉండాలి

### తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్లు

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, జూలై 25, మేజర్ న్యూస్ సూర్య: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీజనల్ వ్యాధుల నియంత్రణ పర్యవేక్షణ ప్రత్యేక అధికారి , తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్టు డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. రాష్ట్రం లో సీజనల్ వ్యాధులను నియంత్రించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి , సెక్రటరీ లు ప్రత్యేక అధికారులను నియమించిన సందర్భంగాశుక్రవారం ప్రత్యేక అధికారి చంపక్ హిల్స్ లోని మాత శిశు ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ ల తో కలిసి సందర్శించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఎం సి హెచ్ లో అందుతున్న వైద్యాన్ని, వివిధ విభాగాల సేవలను ప్రత్యేక అధికారికి తెలిపారు ముందుగా ఓపి, చిన్న పిల్లల వార్డ్ లను పరిశీలించి ఎంత మంది చిన్నారులు వైద్యం పొందుతున్నారు, ఏ ఏ సమస్య లతో ఇక్కడికి వచ్చారు అని అలాగే ఏ సమస్య తో ఇక్కడికి వచ్చారు,ఎక్కడి నుండి వచ్చారు,ఎన్ని రోజుల నుండి వైద్యం తీసుకుంటున్నారు, టైమ్ కి మందులు ఇస్తున్నారా,డాక్టర్ లు అందుబాటులో ఉంటున్నారా అని పెషేంట్ లను అడిగి తెలుసుకున్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పెషేంట్ తల్లిదండ్రులు మాట్లాడుతూ జ్వరం రావడం తో తమ పిల్లలను ఇక్కడకు తీసుకొచ్చమని అడ్మిట్ అయిన నాటి నుండి నేటి వరకు మంచి వైద్యం అందడం తో తమ పిల్లలు బాగా కవర్ అయ్యారని టైం కి ముందులు, భోజనం ఇస్తున్నారని ప్రత్యేక అధికారికి, కలెక్టర్ కి వివరిస్తూ సంతృప్తి వ్యక్తం చేసారు. అనంతరం ఎంసిహెచ్ కి






సంబంధించిన వివిధ విభాగల వైద్యులతో, సిబ్బంది తో ప్రత్యేక అధికారి, కలెక్టర్ రివ్యూ తీసుకున్నారు ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం గా ఉండటమే కాకుండా అవగాహన కలిగి ఉండటం కూడా ప్రాధాన్యం అన్నారు. మాత శిశు ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అందుతున్న తీరు బాగుందని, ఆస్పత్రి అంతా శానిటేషన్ నిర్వహణ చక్కగా ఉందన్నారు. నీరు శుభ్రంగా ఉంటే ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఎక్కువ శాతం అరికట్టవచ్చని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త, చెదారం లాంటిది ఉన్నట్లైతే వెంటనే చర్యలు తీసుకోవాలని, క్రమం తప్పకుండా శానిటైజేషన్ చేయాలని అధికారులకు సూచించారు. వైద్యం మున్సిపల్, పంచాయతీ శాఖ తదితర శాఖల అధికారులు సమన్వయము గా ఉండాలన్నారు. ప్రతీ గ్రామం లో సజావుగా శానిటేషన్ జరగాలని, ప్రజలందరికి వ్యక్తిగత శుభ్రత పైన అవగాహన కల్పించి వైరస్ బారిన పడకుండా చూడాలని తెలిపారు. వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలని, మందుల నిల్వలు సరిపడా పెట్టుకోవాలని, ఏమైనా ఇబ్బందులు



ఎదురైతే వెంటనే మా దృష్టి కి తీసుక రావాలన్నారు. పారిశుద్ధ్యం విషయంలో అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు.ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చూడాలని, దోమల వ్యాప్తి ని అరికట్టాలని తెలిపారు. సీజనల్ వ్యాధులను అరికట్టడం లో భాగంగా ప్రతీ గ్రామం లో ప్రజలకు పరిసరాలు అలాగే వ్యక్తి గత శుభ్రత ప్రాధాన్యత పైన అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు క్షేత్ర స్థాయి నుండి వివిధ శాఖల అధికారులు బాగా పని చేస్తున్నారన్నారు. తప్పని సరిగా ప్రతి ఇంట్లో ఫీవర్ సర్వే నిర్వహించాలని ఆదేశించినట్లు తెలిపారు. స్పెషల్ ఆఫీసర్స్ ని నియమించి పర్యవేక్షణ చేపిస్తున్నామన్నారు .మున్సిపల్, పంచాయతీ , వైద్య ఆరోగ్య శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు రివ్యూ లు చేయడమే కాకుండా నిరంతరం సీజనల్ వ్యాధులు ప్రబలకుండ క్షేత్ర స్థాయి సందర్శనలు చేసేలా తగు ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. దోమల వ్యాప్తిని నివారించేందుకు , మురికి గుంటల్లో ఆయిల్స్ బాల్స్ వేస్తూ, గ్రామాల్లోని మంచినీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తున్నారని పేర్కొన్నారు. టీబి ముక్త భారత్ అభియాన్ క్రింద ప్రతీ ఇంటికి వెళ్లి స్క్రినింగ్ చేస్తున్నారని, ఇప్పటి వరకు 40 వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అందులో 54,148 మందికి స్క్రీనింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. 3469 ఎక్స్ రే లు, తెమడ పరీక్షలు 498, సివై టిబి పరీక్షలు 677 మందికి చేయడం జరిగిందన్నారు. అలాగే పక్కాగా ఫీవర్ సర్వే కూడా జరిగిందన్నారు. కార్యక్రమం లో డాక్టర్ కె . మల్లికార్జునరావు, డాక్టర్ నాగమణి, ప్రిన్సిపల్ జిఎంసి డాక్టర్ రాజలింగం ,మెడికల్ సూపరిం టెండెంట్, ప్రోగ్రాము ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి పెంపొందించేందుకు ప్రయోగశాలలు

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
### జవహర్ నవోదయ విద్యాలయంలో
### సంకల్ప్ ల్యాబ్ ను ప్రారంభించిన కలెక్టర్

వరంగల్, జూలై 25, మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు విద్య విధానాలను అలవర్చుకొని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం మామునూరు పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో పీఎం శ్రీ నిధి ద్వారా 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కృత్తిమ మేధో ఆధునిక సాంకేతిక నైపుణ్యాభివృద్ధి ల్యాబ్ ను కలెక్టర్ ప్రారంభించారు. విద్యాలయానికి ముఖ్య అతిథిగా చేరుకున్న కలెక్టర్ డాక్టర్ సత్య శారదను ప్రిన్సిపల్ పూర్ణిమ, ఎన్సిసి స్కౌట్ గైడ్ విద్యార్థినీ విద్యార్థులు





ఘన స్వాగతం పలికారు . ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధిని అందించేందుకు ప్రత్యేకమైన ప్రయోగశాలనుపీఎం శ్రీ పాఠశాలల్లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ల్యాబ్ లో విద్యార్థులు రోబోటిక్స్ ఐ ఓ టి, బేసిక్ ఎలక్ట్రానిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రెన్యువల్ ఎనర్జీ సిస్టం వంటి అంశాలను ప్రయోగాత్మకంగా నేర్చుకోవాలని కోరారు. కలెక్టర్ విద్యార్థులతో స్వయంగా సంభాషించి ఇష్టపూర్వకంగా చదివి భావిభారత పౌరులు కావాలని కోరారు. విద్యార్థులను ఉత్తేజ పరుస్తూ భయాన్ని సంకోచతత్వాన్ని వీడాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. అనంతరం ఏక్ పేడ్ మాకే నామ్ లో భాగంగా విద్యాలయ ప్రాంగణంలో కలెక్టర్ మొక్కలను నాటారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పూర్ణిమ, సురేష్ , రామలింగయ్య ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







## జనగామ పట్టణానికి బతుకమ్మ కుంట స్పెషల్ అట్రాక్షన్

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్
### తుది దశకు చేరుకున్న బతుకమ్మ కుంట అభివృద్ధి పనులు



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, జూలై 25, మేజర్ న్యూస్ సూర్య: జనగామ పట్టణానికి స్పెషల్ అట్రాక్షన్ గా ఉండే బతుకమ్మ కుంట అభివృద్ధి పనులు తుది దశకు చేరుకున్నాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు . శుక్రవారం పట్టణంలో గల బతుకమ్మ కుంటను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, తుది దశ కి చేరుకున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రూ. కోటి 50 లక్షలతో బతుకమ్మ కుంట అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. బతుకమ్మ కుంట ను పంచతంత్ర థీమ్ తో అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. సుందరీకరణ నేపథ్యంలో గ్రిల్స్, గజిబోలు, వ్యాయామ పరికరాలు, చిన్నారుల ఆటస్థలం, ఆడుకునేందుకు పరికరాలు, చిన్న పార్కు ఏర్పాటుకు ప్రారంభించిన పనులను సివిల్ వర్క్స్ వారం లోగ పూర్తి చేసి ,15 రోజుల్లోగా బతుకమ్మ కుంట ప్రారంభించేలా పనులు జరగాలన్నారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలు ఆడుకునేందుకు ఏర్పాటు చేయనున్న అట వస్తువుల పరికరాల నాణ్యత ను కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటి వరకు చెరువు పూడికతీత పనులు,వాకింగ్ ఏరియా , లైటింగ్, రైలింగ్,ఫెన్సింగ్,ఒక వాటర్ ట్యాంక్ పనులు అయిపోయాయని మిగతా పనులు కూడా త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. త్వరగా అభివృద్ధి పనులను పూర్తి చేసి పట్టణ వాసులకు బతుకమ్మ కుంటను వాడుకలోకి తీసుక రావాలని ఆదేశించారు. కార్యక్రమం లో కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డి ఈ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ సర్వేయర్ల అర్హత పరీక్ష ను పకడ్బందీగా నిర్వహించాలి

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, జూలై 25, మేజర్ న్యూస్ సూర్య: ఈనెల 27న జరగనున్న లైసెన్స్ సర్వేయర్ల అర్హత పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. పరీక్ష నిర్వహణ పైన శుక్రవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్≂ మాట్లాడుతూ ఈ నెల 27 న స్థానిక ఏబీవీ కాలేజ్ లో జరిగే లైసెన్స్





సర్వేయర్ల అర్హత పరీక్ష ను ఎలాంటి ఆటంకాలు ఎదురు కాకుండా పక్కాగా నిర్వహించాలన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగే పరీక్ష కి మొత్తం 173 మంది హాజరవుతున్నట్లు తెలిపారు. ఇన్విజిలెటర్ లు 8 మంది ఉండాలని పేర్కొన్నారు. పరీక్ష కి ఏడి,ల్యాండ్, సర్వే కోఆర్డినేటర్, చీఫ్ సూపరింటెండెంట్ గా డిఎస్డిఓ చీఫ్ అబ్జర్వర్ గా బీసీ వెల్ఫేర్ అధికారి వ్యవహరించనున్నారు. సమావేశం లో పోలీస్, రెవేన్యూ, విద్యుత్, వైద్య శాఖ లకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## బాధితురాలిని పరామర్శించిన పుట్ట మధు



మల్హార్, జూలై 25 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన కొమ్మెర సమ్మయ్య కూతురుకు ఇటీవల గుండెకు సంబంధించిన శాస్త్ర చికిత్స జరగడంతో విషయం తెలుసుకున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శుక్రవారం పరమార్షించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట రుద్రారం మాజీ ఉపసర్పంచ్ బుడిగే వెంకటేష్, మాజీ వార్డ్ సభ్యులు కౌటం ముత్తిలింగం, నాయకులు కొమ్మెర లక్ష్మణ్, మడిపోజు వెంకటాచారి,మందోట రాజబాబు, కొమ్మెర రాజు, కౌటం రవి, శ్రీరాముల ప్రశాంత్, దుర్గాప్రసాద్, కొమ్మిడి రాజ్ కుమార్, కౌటం చందు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మద్ది



నెల్లికుదురుఫిబ్రవరి,25 మేజర్ న్యూస్ (సూర్య) : సీజనల్ వ్యాధు లు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని నెల్లికు దురు మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షు లు మద్ది రా జేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సూర్య ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు నెల్లికు దురు మండల ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని అన్నారు. చిన్న పిల్లలను బయటకు వెళ్లకుండా చూడాలని.రైతులు వ్యవసాయ పనులు చేస్తున్నప్పుడు జాగ్రత్త వహించాలి. లోతట్టు ప్రాంతాలు, శిథిలావస్థ ఇళ్లలోని వారిని సురక్షిత ప్రాంతాలకుగానీ, పునరా వాస కేంద్రాలకుగానీ అధికారులు తరలించి వారికి భోజన సదుపాయం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని. ప్రజలు అత్యవసరం అయితే తప్ప ఇళ్ళ నుండి బయటకు రావొద్దు.సీజనల్ వ్యాధులు రాకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

# కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ గా పంతకాని తిరుమల సమ్మయ్య



కాటారం, జూలై 25, మేజర్ సూర్య న్యూస్: కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ గా కాటారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య సతీమణి తిరుమల నియమితులయ్యారు. దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాలతో మార్కెటింగ్ శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. సమ్మయ్య ఒక టర్మ్ ఎంపీటీసీగా, కాటారం ఎంపీపీగా సేవలందించారు. పదేళ్లపాటు కాంగ్రెస్ అధికారంలో లేకున్నా... ఆ పార్టీని వెన్నంటే ఉంటూ ప్రజా సమస్యలపై గల మెత్తారు. ప్రజల పక్షాన నిలిచి పలు ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం పని చేశారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా వారి సతీమణి తిరుమలకు కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ పీఠం దక్కింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో మిత్రులు, నాయకులు బాణసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి తిరుమల సమ్మయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

# సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలి

### - వైద్యులు సమయ పాలన పాటించాలి

### - జిల్లా కలెక్టర్ దివాకర



ములుగు సూర్య ప్రతినిధి, జూలై 25 (మేజర్ న్యూస్) : వర్షాలు భారీగా కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని, నియంత్రణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సూచించారు. శుక్రవారం ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్ ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ వర్షాకాలంలో వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కు వచ్చే జ్వర పిడుతులకు ఏ ఏ పరీక్షలు చేస్తున్నారని ప్రశ్నించారు. మందుల నిల్వలు సరిపడే విధంగా చూసుకోవాలని పేర్కొన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్ శ్రవణ్ కుమార్ వివరిస్తూ జ్వరంతో బాధపడుతున్న ప్రతి వ్యక్తికి మలేరియా, డెంగ్యూ ఆర్డిటి పరీక్షలు చేస్తున్నామని, దోమల నియం త్రణ చర్యలపై అవగాహన కల్పిస్తున్నామని వెల్లడించారు. చర్మవ్యాధులు, కీళ్ల నొప్పులు, అనోరెక్టల్, సాధారణ జబ్బులతో ఎక్కువగా వస్తున్నారని, వారికి చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ఆశా కార్యకర్తలు ఫీవర్ సర్వే చేయాలని, ప్రతిరోజు 20 ఇండ్లను సందర్శించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఐజాదికారి డాక్టర్ శ్రవణ్ కుమార్, ఆయుష్ డాక్టర్ సంధ్య, ఫార్మసిస్ట్ ఉషారాణి, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో ఆటపాటలతో బోధన చేయాలి : కలెక్టర్



జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో నూతన సిలబస్ ప్రకారం ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను బోధించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు. శుక్రవారం ములుగు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని మల్లంపల్లి అంగన్ వాడీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. కేంద్రానికి వచ్చిన తల్లులతో మాట్లాడారు. పిల్లలు ఇక్కడే భోజనం చేస్తున్నారా, లేదా అని ఆరా తీశారు. సామ్ పిల్లలు, మ్యామ్ పిల్లల గ్రోత్ ఎలా ఉందని, ఏ ఫుడ్ ఇస్తున్నారని, బాలమృ తం ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకు న్నారు.పిల్లలను ప్రతి ఒక్కరూ అంగన్వాడి కేంద్రానికి పంపాలని సూచించారు. కిచెన్ షేడ్ ను తనిఖీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ టీచింగ్, లెర్నింగ్ మెటీరియల్ ఉపయోగించి చిన్నారులకు ఆటపాటల ద్వారా విద్యను బోధించాలని, వారితో మమేకమై గేయాలు పాడించలన్నారు. అన్ని అంగన్వాడి కేంద్రాలలో నెలవారి సిలబస్ ను కచ్చితంగా అమలు చేయాలని, గర్భిణీలు, బాలింతలకు మెనూ ప్రకారం నాణ్యమైన పోషకాహారం వేడివేడిగా ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ టి.రవి, సిడిపిఓ కె.శిరీష, సూపర్వైజర్ ఖమురునిసా బేగం, అంగన్వాడి టీచర్లు, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

# రాయపర్తి కాంప్లెక్స్ ను సందర్శించిన డీఈవో

నడికుడ జిల్లా 25 మేజర్ న్యూస్ సూర్య : ఉపాధ్యాయల బోధన నైపుణ్యా లను మెరుగు పరచడానికి నిర్వహిస్తున్న స్కూల్ కాంప్లెక్స్ రాయపర్తి సమా వేశాన్ని హనుమకొండ జిల్లా విద్యాధికారి వాసంతి సందర్శించారు. నడికుడ మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల రాయపర్తి పాఠశాలలో రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారముగా మొదటి నెల స్కూల్ కాంప్లెక్స్ సమావేశమును కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నూతి వేణుగోపాల స్వామి






అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాన్ని హన్మకొండ డిఈఓ వాసంతి సందర్శించి మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహిస్తున్న గ్రంథాలయాల యొక్క ఆవశ్యకతల గురించి, ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం గురించి, లెర్నింగ్ అవుట్ కమ్స్ గురించి, బోధనాభ్యాసన సామ్యార్థాల గురించి, పాఠశాలలో నిర్వహించవలసిన రికారడ్స్ గురించి, ఉపాధ్యాయులకు వివరించారు.



అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపర్తి పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనం సందర్శించి తాను స్వయంగా మధ్యాహ్న భోజన నిర్వాహకురాలతో మాట్లాడి కూర రుచి చూసి సంతృప్తి వ్యక్తపరచడం జరిగింది తర్వాత పిల్లలతో మధ్యాహ్న భోజనం గురించి మాట్లాడడం జరిగింది పిల్లలు కూడా సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో నిర్వహిస్తున్న సైన్స్ ల్యాబ్ మరియు గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కన్సోతు హనుమంతరావు, ఏ ఎం ఓ బండారి మన్మోహన్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు నూతి వేణుగోపాల్ స్వామి మరియు కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

# ఇందిర సౌర గిరి జల వికాసం పథకానికి
# లబ్ధిదారులను త్వరగా ఎంపిక చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
### ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం లబ్ధిదారుల ఎంపికపై అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 25, మేజర్ న్యూస్ సూర్య: ఇందిర సౌర గిరి జలవికాసం పథకానికి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఇందిర సౌర గిరి జల వికాసం పథకం పై ఐటీడీఏ, వ్యవసాయ, ఉద్యాన, గిరిజన సంక్షేమ, డిఆర్డిఏ, అటవీ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించి ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం నిర్దేశిత లక్ష్యం, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ, పథకం ద్వారా లబ్ధిదారులకు చేకూరే ప్రయోజనాల గురించి సంబంధిత శాఖల అధికారులు వివరించారు. ప్రభుత్వం ఈ పథకం కింద హనుమకొండ జిల్లాకు 2025 26 సంవత్సరానికి గాను 64 మంది లబ్ధిదారులకు చెందిన 58 ఎకరాల పోడు భూములకు మంజూరు ఇచ్చినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ పథకం ద్వారా పోడు పట్టాలు కలిగిన గిరిజనులకు 2.20 ఎకరాల భూమి కలిగిన గిరిజన రైతుకు రూ. ఆరు లక్షలతో బోరు, పంపుసెట్టు, 5 లేదా 7.5 హార్స్ పవర్ గల మోటారు, పైపులు, సోలార్ పలకలు ఉచితంగా ప్రభుత్వం మంజూరు చేస్తుందని అధికారులు తెలిపారు.



అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఇందిర సౌర గిరి జల వికాసం పథకానికి లబ్ధిదారులను మండల స్థాయి కమిటీలు ఎంపిక చేసి, కలెక్టర్ ఆధ్వర్యంలోని జిల్లా కమిటీకి ఎంపిక కోసం చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఒక కుటుంబాన్ని ఒక యూనిట్ గా పరిగణిస్తారని పేర్కొన్నారు. నిబంధనల మేరకు లబ్ధిదారులకు ఉండాల్సిన 2.20 ఎకరాల భూమి కంటే తక్కువ ఉన్నట్లయితే చుట్టుపక్కల ఉన్న రైతులలో ఇద్దరూ లేదంటే ముగ్గురిని కలిపి ఒక యూనిట్ గా పరిగణిస్తారని పేర్కొన్నారు. సమావేశంలో ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా, హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిటిడిఓ ప్రేమ కళ, డిఆర్డివో మేన శ్రీను, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలు
# పాఠశాలలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

తొర్రూరు డివిజన్ జూలై 24 మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక జిల్లా పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను కార్యాలయాలను జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటనలు చేసి శుక్రవారం చిన్న గూడూరు, కురవి మండలం నేరేడ గ్రామం లో ఎంపీడీవో కార్యాలయం, పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు,చిన్న గూడూరు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు, సిబ్బంది హాజరు వివరాలు పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు, అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు సిద్ధం చేస్తున్న ఆహారాన్ని స్వయంగా పరిశీలించారు, ప్రభుత్వం సూచించిన ప్రకారం చిన్న పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని, షెడ్యూల్ ప్రకారం డైట్ మెనూ పక్కగా పాటించాలని అన్నారు, చిన్నపిల్లలకు అర్థమయ్యే రీతిలో రైమ్స్ విద్య బోధనలు అందించాలని సూచించారు, ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు, పిల్లలకి కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ డైట్ మెనూ పక్కా పాటించాలని అన్నారు, ప్రభుత్వం కల్పిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డిజిటల్ తరగతుల ద్వారా అత్యుత్తమ బోధనలు అందించాలని ఆయన ఉపాధ్యాయులను ఆదేశించారు, పరిసరాలలో నిత్యం పరిశుభ్రంగా ఉంచుకుంటూ సాలిటేషన్ నిర్వహించాలని సూచించారు, స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని తెలిపారు, ప్రభుత్వం పిల్లలకు కల్పించే ఎడ్యుకేషనల్, హెల్త్, న్యూట్రిషన్, సానిటేషన్ తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ



తీసుకోవాలని సూచించడం జరిగింది అన్నారు, ఇప్పటికే ప్రతి ఒక్కరూ జిల్లా స్థాయి అధికారి వారికి కేటాయించిన ప్రదేశాలలో వసతి గృహాలను పాఠశాలలను తనిఖీ చేస్తున్నారని,విద్యాసంస్థలలో చదువుతున్న పిల్లలకు మానసిక ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు, అవసరం ఉన్నచోట మానసిక వైద్య నిపుణులు చేత కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆదేశించారు, విద్యార్థుల యొక్క హాజరు శాతం పెరిగేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని చర్యలు తీసుకోవాలని అన్నారు.







# వ్యాధుల కాలం జరభద్రం



వర్ధన్నపేట జూలై 25 (మేజర్ న్యూస్ సూర్య): మూడు రోజులగా కురుస్తున్న వర్షాలకు వ్యాధులు అంటుకునే అవకాశం ఉన్నందున ప్రజలు జర భ్రదంగా ఉండాలని పల్లె దవాఖనా వైద్యురాలు డాక్టర్ నేహా ఫాతిమా అన్నారు. డ్రై డే కార్యాక్రమంలో భాగంగా శుక్రవారం ఎన్ఎస్ తండాలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ నేహా ఫాతిమా మాట్లాడుతూ ప్రజలు తమ నివా స గృహాల చుట్టు ఎలాంటి చెత్తచెదారం లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఇంటి చూట్టు అపరిశుభ్రంగా ఉండడం వలన దోమలు నివాసం చేసి కుట్టడం వలన మలేరియా, డెంగూ, చికెన్ గూన్య లాంటి వైరస్లు సోకి ఆనారోగ్యం భారిన పడే అవకాశం ఉందన్నారు. నిర్లక్ష్యంగా ఉంటే ప్రాణాలకు ప్రమాదం వటిల్లుతుందని అన్నారు. ప్రజలు వర్షాకాలంలో జర జాగ్రత్తగా ఉండాలన్నారు. చిన్నపాటి జ్వరం వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించాలని తగిన సలహాలు, సూచనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకుమారి, రాజు, మాడ్యాస్, అరుణ అనిత, ఆశ వర్కర్లు భాగ్య, ఆరుణ, సంధ్య, సరిత, తదితరులు పాల్గోన్నారు.

# మావోయిస్టు వారోత్సవాలలో భాగంగా ముమ్మరంగా పోలీసుల తనిఖీలు



తాడ్వాయి జులై 25(మేజర్ న్యూస్): జులై 28 నుంచి ఆగస్టు3 వరకు రానున్న వారం రోజులలో మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. శుక్రవారం రాత్రి ముందస్తుగా కాటాపూర్ ఎక్స్ రోడ్ దగ్గర ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన,ఏజెన్సీలో తమ ఉనికిని కాపాడుకునేందుకు మావోయిస్టులు ఏదో ఒక ప్రాంతంలో దుశ్చర్యలు కు పాల్పడే అవకాశం ఉందని ముందస్తుగా మరింత అప్రమత్తం అయ్యారు.ఈ సందర్భంగా వచ్చే పోయే వాహనాల ను తనిఖీలు నిర్వహించి అపరిచిత వ్యక్తుల సమాచారాన్ని రాబట్టారు. ఈ కార్యక్రమంలో సివిల్ , సిఆర్పిఎఫ్ పోలీసులు,సిబ్బంది తదితరులు పాల్గోన్నారు

# జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 25, మేజర్ న్యూస్ సూర్య: వర్షాకాలం దృష్ట్యా భారత వాతావరణ శాఖ సూచనలు మేరకు హనుమకొండ జిల్లాలో మోస్త రు నుండి భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజల సౌకర్యార్థం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలకు 24 గంటల పాటు సేవలందించేందుకు కంట్రోల్ రూమ్ ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. కంట్రోల్ రూమ్ ను సంప్రదించేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 1115 అందుబాటులో ఉంటుందని కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.

# గ్రామ పరిపాలన అధికారుల పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 25,మేజర్ న్యూస్ (సూర్య): లైసెన్స్డ్ సర్వేయర్ల పరీక్షలు,గ్రామ పరిపాలన అధికారుల పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్ లతో కలిసి కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, సమీక్ష సమావేశం నోడల్ అధికారులకు, అబ్జర్వరస్, చీఫ్ సూపర్డెంట్ లకు, ఇన్విజిలేటర్లకు శిక్షణ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27 ఆదివారం రోజు లైసెన్సుడు సర్వేయర్ పరీక్షల నిర్వహణ కోసం అనంతరం రోడ్డు లోని తెలంగాణ మోడల్ స్కూల్ లో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, (181) మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతారని, ఉదయం 10 గంటల నుండి 1 వరకు, 2 నుండి 5 గంటల వరకు రెండు దఫాలుగా పరీక్షలు జరుగుతాయని తెలిపారు.అలాగే పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో (జిపిఓ) గ్రామ పరిపాలన అధికారుల పరీక్షలు ఉదయం 10:00 నుండి 1 వరకు నిర్వహించడంజరుగుతుందని, (56) అభ్యర్థులు పరీక్షలకు హాజరవ్వడం జరుగుతుందని అన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరీక్షల నిర్వహణ కోసం నోడల్ అధికారులు, అబ్జర్వర్లు, చీఫ్ సూపర్డెంట్లు, ఇన్విజిలేటర్లు, పరీక్షల నిర్వహణ నిమిత్తం నియమించడం జరిగిందని వారికి నిబంధన ప్రకారం శిక్షణ తర్ఫీదు ఇవ్వడం జరిగిందన్నారు. సంబంధిత పరీక్షా కేంద్రాలలో కావలసిన అన్ని మౌలిక వసతులు ఏర్పాట్లు సిద్ధం చేయాలని, భద్రతా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బంది పోలీస్ అధికారులను ఆయన ఆదేశించారు.ఈ సమావేశంలో ఏడి ల్యాండ్ సర్వే నరసింహమూర్తి, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, ఎడిహెచ్ మరియన్న, వేముల సురేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సంబంధిత పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.



# వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

## సామాజిక ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ



చిట్యాల, జులై 25 మేజర్ న్యూస్: ప్రజల ఆరోగ్యంపై వైద్యులు ప్రత్యేక దృష్టి సారించి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపీ, ఇన్పేషెంట్ రిజిస్టర్, ల్యాబ్లో రక్త పరీక్షల పరికరాలు, శస్త్ర చికిత్స గదులను పరిశీలించి వైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రజలకు వైద్య సేవలపై నమ్మకం కలిగించాలని వివరించారు. ఆసుపత్రి చాలా బావుందని, రోజుకు ఎంత మంది ప్రజలు వైద్య సేవలకు వస్తున్నారని, ఎంత మందికి వైద్య సేవలకు వస్తున్నారని అడుగగా 150 నుండి 200 మంది వరకు వస్తున్నారని ఓపి.సేవలు పెంచాలని వైద్యులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలపై ప్రజలకు నమ్మకం కలిగించాలని సూచించారు. సిబ్బంది సమయ పాలన పాటించాలని అన్ని సమయాలలో వైద్య సేవలు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఆసుపత్రిలో పరి శుభ్రత, సదుపాయాలు, వైద్య సేవలు మెరుగుగా ఉన్నాయని, ఎందుకు వైద్య సేవలకు ప్రజలు రావడం లేదని అన్నారు. 24 గంటల పాటు సేవలు అందుబాటులో ఉండాలని, తప్పనిసరి వైద్యులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యసేవలు అందించాలని తెలిపారు. పాము, కుక్క కాటు వంటి ప్రమాదాల నివారణకు అవసరమైన మందులు, వ్యాక్సిన్ అన్ని వేళల్లో ఉంచాలని సూచించారు. ప్రసూతి, చిన్న పిల్లల వైద్యులు నియామకం కొరకు చర్యలు తీసుకుంటామని, చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వాలియా నాయక్, డా. శ్రీకాంత్, తహసీల్దార్ ఇమామ్ బాషా షేక్ తదితరులు పాల్గొన్నారు.





# కమ్యూనిటీ రిసోర్స్ సెంటర్లు, మహిళ స్వశక్తి భవనాలకు మరమత్తులు చేపట్టండి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద

## వరంగల్ (తూర్పు)నియోజక వర్గ పరిధి లోని మెప్మా భవనాల భౌతిక స్థిగతులపై సమీక్ష

## టాస్క్ వారిచే నిరుద్యోగ యువతకు స్కిల్ శిక్షణ



వరంగల్ , జూలై 25, మేజర్ న్యూస్ సూర్య: కమ్యూనిటీ రిసోర్స్ సెంటర్లు( సి ఆర్ సి), మహిళ స్వశక్తి భవనాలకు యుద్ధ ప్రతిపాదికన మరమత్తులు చేపట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లో వరంగల్ (తూర్పు)నియోజక వర్గ పరిధి లోని మెప్మా భవనాల భౌతిక స్థిగతులపై మెప్మా బల్దియా కు చెందిన ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం లో కలెక్టర్ పాల్గొని సమర్థవంతం గా చేపట్టుటకు అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ బల్దియా పరిధి లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) కు చెందిన కమ్యూనిటీ రిసోర్స్ సెంటర్లు (సి ఆర్ సి) లు, మహిళ స్వశక్తి భవనాలకు ఏమైనా మరమ్మత్తులు అవసరం ఉంటే వెంటనే పూర్తి చేయించి స్కిల్ ట్రైనింగ్ లతో పాటు పట్టణ, స్లమ్ సమాఖ్యల సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి వీలుగా కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ఎస్ హెచ్జీ సభ్యులకు శిక్షణతో పాటుగా సమావేశాలు నిర్వహించుకునే విధంగా భవనాలు అందుబాటులో ఉండాలని, వరంగల్ (తూర్పు) నియోజకవర్గ పరిధిలో కొత్తవాడ, సొసైటీ కాలనీ, శివనగర్ లక్ష్మీపురం రంగ సాయి పేట, ఉర్సు లలో 4 సి ఆర్ సి సెంటర్లు 2 మహిళ స్వశక్తి భవనాలు కలవని, వీటిలో మరుగు దొడ్లు, బాత్ రూమ్ సౌకర్యాలు కల్పించడం తో పాటు శిక్షణ సమయం లో ప్రొజెక్టర్ల ద్వారా ట్రైనింగ్ ఇవ్వడానికి వీలుగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోచమ్మ మైదాన్ ప్రాంతంలో గల బల్దియా వార్డు ఆఫీసు పై అంతస్తులో టాస్క్ వారిచే జిల్లా లోని నిరుద్యోగ యువతి యువకులకు శిక్షణ ఇవ్వడానికి ఐ టి హబ్ ను ఏర్పాటు చేసి స్కిల్ ట్రైనింగ్ అందజేయాలని పేర్కొన్నారు. ఇందుకు అనుగుణం గా విస్తృత ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, బల్దియా అదనపు కమిషనర్ జోనా, రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఈ ఈ శ్రీనివాస్ , హౌసింగ్ పిడి గణపతి, డి ఈ లు రాజ్ కుమార్, రంగారావు, డి ఏం సి రేణుక ,టి ఎం సి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో

# పోలీసుల అప్రమత్తం

### విస్తృతంగా వాహనాల తనిఖీలు



వెంకటాపురం నూగూరు, జూలై 25 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోజూలై 28 నుండి ఆగస్టు 3 వ తేదీ వరకు మావోయిస్ట్ వారోత్సవాల నేపథ్యంలో శుక్రవారంఉదయం వెంకటాపురం మండలంలోని బోధపురం గ్రామంలోని తిప్పాపురం క్రాస్ రోడ్ వద్ద వెంకటాపురం మండల ఎస్సై కొప్పుల తిరుపతిరావు ఆధ్వర్యంలో ,ప్రొబేషనరీ ఎస్సైలు సాయి కృష్ణ, తిరుపతి రెడ్డి ఉమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా వచ్చే పోయే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి, అపరిచిత వ్యక్తుల సమాచారాన్ని రాబట్టారు. ఈ తనిఖీల్లో సివిల్ మరియు ఆలుబాక సీఆర్పీఎఫ్ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించడం జరిగింది.

## జూలై 27న ఆదివాసి

## సంఘాల విస్తృతస్థాయి సమావేశం



వెంకటాపురంనూగూరు జూలై 25 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివాసి సంఘాలు ఆధ్వర్యంలో ఆగస్టు 9 ను పురస్కరించుకొని శుక్రవారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం సంఘల నాయకులు మాట్లాడుతూ జులై 27న ఆర్ బి గెస్ట్ హౌస్ నందు ఉదయం 11 గంటలకు ఆదివాసి సంఘాలు, ఆదివాసి మహిళా సంఘాలు,ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు, ఆదివాసి గ్రామ పెద్దలు, మండల పిసా మొబైలైజర్స్, పీసా కమిటీ సభ్యులు, అందరూ ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఆగస్టు 9 న ఘనంగా నిర్వహించుటకు అజెండా అంశాలపైన విస్తృతంగా చర్చించుకొని ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఘనంగా జరుపుటకు అన్ని ఆదివాసి సంఘాలు పాల్గొనవలసిందిగా కోరుచున్నాము.ఈ కార్యక్రమంలో పూనేం రామచంద్రరావు, చింత సోమరాజు, పర్షిక సతీష్,,రేగ గణేష్, కనితి వెంకటకృష్ణ, తాటి లక్ష్మణరావు,సోర్లం పుల్లయ్య,కంతి వెంకటేశ్వర్లు, గంగయ్య,రేగ గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల్లో చిగురించిన ఆశలు



వెంకటాపురంనూగూరు జులై 25 సూర్య మెజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో గురువారం నుంచి మోస్తరు కురిసింది. వర్షాలు ఆలస్యం కావడంతో ఆందోళనలో ఉన్న రైతులకు తాజాగా కురుస్తున్న వర్షాలు ఊరట కలిగించాయి. మరో రెండురోజులపాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతుండటంతో వానాకాలం సాగుపై రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. పత్తి, జొన్న, మొక్కజొన్న తదితర పంటలు, పండ్లు, కూరగాయల తోటలకు ఈ వర్షాలు జీవం పోస్తున్నాయి. ఉదయం నుంచి ముసురు వాన కురిసింది. మండలంలో సగటు వర్షపాతం నమోదైంది.



### వరినాట్లు షురూ

మండలంలో వానాకాలం వరి నాట్లు వేయడం ప్రారంభమైంది. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో బోరు, చెరువుల కింద నార్లు పోసిన రైతులు కూలీలతో వరి నాట్లు వేయిస్తున్నారు.ఇప్పటి వరకు మండలంలో సరైన కొంతమంది రైతులు నార్లు పోయకుండా కొద్దిగా మొలకెత్తిన వడ్లను వెదజల్లే పద్ధతిలో సాగు చేస్తున్నారు. జిల్లాలో వానాకాలం సీజన్లో సుమారు వేల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు కానుంది. స్వల్పకాలిక, దీర్ఘకాలిక రకాల వరి వంగడాలను నార్లుగా పోసుకున్న రైతులు నాట్లను మొదలుపెట్టారు. వరి సాగు చేసుకునే రైతులు డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులను ఆఖరి దుక్కిలోనే మొత్తం వేసుకొని కలియదున్ని నాట్లు వేసుకోవాలని, 48 గంటల ముందే జింక్ సల్ఫేట్ వేసుకుని ఇతర జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. నెల రోజులుగా వర్షాల కోసం ఎదురుచూసిన రైతులకు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఊపిరి పీల్చుకున్నారు. మళ్లీ సాగు పనులు ఊపందుకునేందుకు అవకాశాలు ఏర్పడ్డాయి.

# బోధన పద్ధతులు మెరుగుపరుచుకోవాలి



పర్వతగిరి (జులై 25) సూర్య న్యూస్: పర్వతగిరి మండలం లో పర్వతగిరి, కొంకపాక, ఏనుగల్ కాంప్లెక్స్ లలో ప్రాథమిక పాఠశాలల కాంప్లెక్స్ సమావేశాలు నేటితో ముగిసినట్లు పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి తెలిపారు. మూడు కాంప్లెక్స్ లలో రెండు రోజుల పాటు నిర్వహించబడిన కాంప్లెక్స్ సమావేశాల్లో సంబంధిత పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు సగం మంది ఉపాధ్యాయులు ఒక రోజు మిగిలిన వారు మరొక రోజు పాల్గొన్నారని తెలిపారు. ఉపాధ్యాయులు తమ పాఠశాలల్లో అనుసరిస్తున్న బోధన అనుభవాలు, బోధన పద్ధతులను ఇతర ఉపాధ్యాయులతో



పంచుకొనుటకు కాంప్లెక్స్ సమావేశాలు తోడ్పడతా యని తెలిపారు. పర్వతగిరి ఉన్నత పాఠశాలలో నిర్వహించబడిన కాంప్లెక్స్ ముగింపు సమావేశంలో ఆయన పాల్గొని ఉపాధ్యాయులను ఉద్దేశించి మా ట్లాడుతూ పలు సలహాలు సూచనలు అందించారు. పర్వతగిరి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా బోధన పద్ధతుల్లో మార్పు చేర్పులు చేసుకోవాలి అని అన్నారు. ఈ సమావేశాల్లో కొంకపాక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బిక్షపతి, పర్వతగిరి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు, ఏనుగల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు నర్సింహారావు అన్ని పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రారంభంకు సిద్ధమైన పెట్రోల్ బంక్

## మేడారం భక్తులకు తీరనున్న పెట్రోల్ డీజిల్ కష్టాలు

## త్వరలో మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రారంభం

తాడ్వాయి జూలై 25మేజర్ న్యూస్ సూర్య :మేడారం ప్రాంతంలో ఊరట్టం గ్రామపంచాయతీ పరిధిలో ఊరట్టం స్థూపం దగ్గర పెట్రోల్ బంక్ ను పంచాయతీ రాజ్ మంత్రి ధనుసరి సీతక్క గచేతులు మీది గా ప్రారంభంకు సిద్ధమైంది. మేడారం ప్రాంతం లో పెట్రోల్ బంక్ ఓపెన్ అయితే మేడారం ప్రాంతం లో చుట్టూ ప్రక్కల ఉన్న సుమారుగా 20 గ్రామాలలో ఉన్న ప్రజలకు, మేడారం వచ్చే లక్షలాది మంది భక్తులకు ఉపయోగకరంగా ఉంటుంది.



### పెట్రోల్ బంక్ ఏర్పాటు శుభపరిమాణం

### సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్

మేడారం ప్రాంతంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయాలి అని 2022 సంవత్సరం నుండి కలెక్టర్, పిన్సిపల్



సెక్రటరీ కి వివిధ అధికారులకు విన్నవించుకుంటున్నాం.ప్రజా ప్రభుత్వం రాగానే ఇక్కడ డిమాండ్ కి అనుగుణంగా మంత్రి సీతక్క చొరవతో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం శుభపరిమాణం స్థానికులకు భక్తులకు ఎమ్మార్పి ధరకు నాణ్యమైన పెట్రోల్ అందుబాటులో కి వస్తుంది చాలా సంతోషంగా ఉంది.

# పుట్ట మధు రాజకీయ ఉనికి కోసమే సహాయాలు: కాంగ్రెస్ నాయకులు



కాటారం, జూలై 25, మేజర్ సూర్య న్యూస్: పుట్ట మధు కేవలం రాజకీయ ఉనికి కోసమే కోసమే సహాయాలు చేస్తున్నారని కాటారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించారు . శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశం లో పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యమాన్ని ఎస్సీ ఎస్టీ బీసీ నాయకుల దగ్గర నుండి డబ్బులు వసూలు చేసి పుట్ట మధు కాటారం మండలం లోని నిరుపేద ఎంబీబీఎస్ విద్యార్థినికి సహాయం చేసి మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబు పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని పేర్కొన్నారు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం మంథని ప్రజలు నిన్ను నమ్మి నీ మోసపూరిత హామీలతో గెలిచి మీ పార్టీ 10 సంవత్సరాలు అధికారం లో ఉండి ఎ ఒక్క నిరుపేద కుటుంబానికి సహాయం చేయకుండా,నేడు కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన అనంతరం మా నాయకుడు రాష్ట్ర ప్రభుత్వం లో ఉన్నత స్థానం లో ఉండి మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నిలుపుతున్న రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మీద అసంస్కారంగా మాట్లాడటం సరికాదని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబుకి తాతల కాలం నుండే కొన్ని వందల ఎకరాలను పేద దళిత కుటుంబాలకు దానం చేశారని తెలిపారు. 10 సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా, జిల్లా పరిషత్ చైర్మన్గా ఉండి మంథని ప్రాంత ప్రజల శ్రేయస్సుని గాలికి వదిలేసి వేల ఆస్తులను అక్రమంగా సంపాదించుకొని నేడు చిలుక పలుకులు పలకడం విడ్డూరంగా ఉందని అన్నారు, స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాద రావు గురించి సంస్కారహీనంగా ఆరోపణను చేయడం,నీ రాజకీయ ప్రస్థానం లో శ్రీపాద రావు వెంట ఉండి రాజకీయ ఓనమాలు నేర్చుకొని వారి అకాలమరణం తర్వాత నీ స్వార్థ రాజకీయాల కోసం ఆ మహా నాయకుని గురించి ఇష్టానుసారంగా మాట్లాడటం సరికదాని ,పేద బిడ్డనని అటుకులు తింటూ బ్రతుకుతున్న అని చెప్పుకొని ఎమ్మెల్యేగా గెలిచి కోట్లతో కోటలు కట్టుకున్నావు,నేడు ఎంబీబీఎస్ విద్యార్థినికి సహాయం చేస్తున్నాను అని చెప్పి మా మండలానికి చెందిన మా దళిత నాయకులతో సహాయం చేపిస్తున్నావు, పుట్ట మధు రాజకీయ ఉనికి కాపాడుకునేందుకే సహాయం చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. దుద్దిల్ల కుటుంబం పై అసత్య ఆరోపణలు మానుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు తిప్పల దేవేందర్ రెడ్డి, గద్దె సమ్మిరెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేష్ గౌడ్, కడారి విక్రమ్, మాజీ సర్పంచులు అంగజాల అశోక్ కుమార్, రఘురాం నాయక్, కుమార్ యాదవ్ , దేవేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కందికొండ కుమారస్వామి ప్రథమ వర్ధంతి



గీసుగొండ జులై 25 మేజర్ న్యూస్ (సూర్య)కష్టజీవుల రాజ్యం కోసం పరితపించి,పేదల సమస్యల పరిష్కారం కోసం పోరాడి అమరుడైన కామ్రేడ్ కందికొండ కుమారస్వామి అని,ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు.శుక్రవారం అమరజీవి కామ్రేడ్ కందికొండ కుమారస్వామి ప్రథమ వర్ధంతి సందర్భంగా గీసుగొండ మండల కేంద్రంలోని ఓంకార్ నగర్ లో మండల కార్యదర్శి కామ్రేడ్ కనకం సంధ్య అధ్యక్షతన సభ జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్,రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోనె కుమారస్వామి, డివిజన్ కార్యదర్శి మంద రవి,మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర కార్యదర్శి వంగల రాగసుధ తదితరులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ పేద మహిళలకు ప్రజలకు సమస్యలు పరిష్కారం కోసం పనిచేసేది కేవలం ఎర్రజెండా పట్టుకున్న కార్యకర్తలేనని అందుకు మార్క్సిజమే దిక్సూచి అని ఆ దిశలోనే ఓంకార్ చూపిన బాటలో ఎంసిపిఐ(యు) జిల్లా కమిటీ సభ్యుడుగా మండల కార్యదర్శిగా కామ్రేడ్ కందికొండ కుమారస్వామి నిరంతరం పేద ప్రజల కోసం పరితపించేవాడని ఆయన కృషితోనే ఓంకార్ నగర్ కాలనీ ఏర్పడిందని, ముక్కుసూటితనంతో పార్టీ నిర్మాణం కోసం నిరంతరం తుది శ్వాస విడిచే వరకు పనిచేశాడని ఆయన లేని లోటు పూడ్చలేనిదని,ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త నిరంతరం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల సహాయ కార్యదర్శి గూడ సురేష్,డివిజన్ కమిటీ సభ్యులు కరుణాకర్,మండల కమిటీ సభ్యులు జెట్టి రాజు, ఓంకార్ గ్రామ కమిటీ సభ్యులు,పులి చేరి సుధాకర్, శిరసాలయ్య రాజమౌళి,పెండ్యాల మల్లయ్య,మహిళా కమిటీ సభ్యులు ఈక యమున,జెట్టి రేణుక,జగదాంబ తదితరులు పాల్గొన్నారు.

# గీసుగొండలో యూరియా కొరత లేదు

## టోకెన్స్ ద్వారా యూరియా పంపిణీ

## తహసిల్దార్- రియాజుద్దీన్... ఏవో - హరిప్రసాద్ బాబు



గీసుగొండ జులై 25 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలో యూరియా కొరత లేదని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గీసుగొండ తహసీల్దార్ ఎండి.రియాజుద్దీన్, మండల వ్యవసాయ అధికారి పి.హరిప్రసాద్ బాబు తెలిపారు.శుక్రవారం ఎఫ్.ఎస్.సి.ఎస్, ఊకల్ ఎరువుల విక్రయ కేంద్రాన్ని వారు తనిఖీ చేసి రికారడ్స్ పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తేదీ 24.07.2025 న వచ్చిన 444 బ్యాగ్స్(19.98 ఎంటిఎస్) యూరియా 204 మంది రైతులకు సొసైటీ పరిధిలోని ముగ్గురు క్లస్టర్ ఏఈఓలు (గీసుగొండ, విశ్వనాధపురం, మొండ్రాయ్) పట్టాదారు పాస్ బుక్స్ లో వ్యవసాయ భూమి పరిశీలించి టోకెన్స్ ఇచ్చారని,వాటికి సంబంధించిన రికారడ్స్ సొసైటీ వద్ద తనిఖీ చేసినట్లు తెలిపారు.ఏఈవో లు సాయంత్రం 6.30 గంటల వరకు సొసైటీ వద్ద ఉండి రైతులందరికి టోకెన్స్ ఇచ్చి,పోలీస్ సిబ్బంది సహాయంతో రైతులు థంబ్ పెట్టి ఈ -పాస్ మెషిన్ ద్వారా బిల్లు తీసుకోవడానికి వరుసలో నిలబెట్టారని టోకెన్స్ తీసుకున్న రైతులకు మొత్తం బ్యాగ్స్ పంపిణీ సాయంత్రమే పూర్తి అయ్యిందని తెలిపారు.యూరియా బ్యాగ్స్ పంపిణీ లో టోకెన్లు లేకుండా పంపిణీ తీసుకున్నరనేది అవాస్తవమని తెలిపారు.

## ఎంపిటిసి,జడ్పిటిసి,సర్పంచ్ ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు

# సమన్వయంతో కలిసికట్టుగా పనిచేయాలి



## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిఏసిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు

వెంకటాపురంనూగూరు జూలై 25 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిఏసిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు మాట్లాడుతూ..పార్టీలో గత 30సంవత్సరాల విజయాలను, అపజయాలను, ఒడిదుడుకులను కార్యకర్తలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ మహాసముద్రం లాంటిదని,పదవులు వస్తుంటాయి పోతుంటాయి కానీ పార్టీ కోసం కష్టపడ్డ వాళ్లకే ఇక్కడ అధిక ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మండల నాయకులు,కార్యకర్తలు ప్రతి గ్రామంలోని గడపగడపకు వెళ్లి వివరించాలని,ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందుతున్నాయా లేదా,గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తెలుసుకొని వాటిని మండల కమిటీ దృష్టికి తీసుకొచ్చి పరిష్కారమయ్యే విధంగా కృషి చేయాలని సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరు అధైర్య పడొద్దని,అర్హత ఉన్న ప్రతి కార్యకర్తకు ఇల్లు మంజూరు అవుతుందని తెలిపారు.మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరిలో అధికారుల అవగాహన లోపం వల్ల ఇబ్బందులు తలెత్తాయని అన్నారు.రాబోయే ఎంపిటిసి,జడ్పిటిసి,సర్పంచ్ ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు సమన్వయంతో కలిసికట్టుగా పనిచేసి జడ్పిటిసితో పాటు ఎంపీటీసీలను,మండలంలోని 18 మంది సర్పంచులను, గెలిపించుకోవాలని అన్నారు.అనంతరం మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ..ఈమధ్య మండల కాంగ్రెస్ పార్టీలో కలహాలు ఉన్నాయని అక్కడక్కడ ఊహగానాలు వినిపించాయని,మండల పార్టీ నాయకులు ,కార్యకర్తలు మేమంతా ఒకే కుటుంబంగా కలిసి మెలిసి ఉన్నామని మాలో ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మన్యం సునీల్ బాబు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు,యూత్ అధ్యక్షులు చిట్టెం సాయికృష్ణ,మాజీ ఎంపీటీసీలు గార్లపాటి రవి,కొండపర్తి సీతాదేవి,నాయకులు కళాధర్ రావు,శ్రీరాముల రమేష్,సొసైటీ సభ్యులు పల్నాటి ప్రకాష్ రావు,సీనియర్ నాయకులు మద్దుకూరి ప్రసాద్,పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మల్లంపల్లి సోషల్ వెల్ఫేర్ పాఠశాలను ఏటూరునాగారం షిఫ్ట్ చేయాలి

### విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే మంత్రి సీతక్క క్యాంప్ ఆఫీస్ ముట్టడి స్తాం

### డివైఎఫ్ఐ ములుగు జిల్లా అధ్యక్షులు కలువల రవీందర్



ములుగు టౌన్, జులై 25, (మేజర్ న్యూస్) : మల్లంపల్లి సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో కనీస సౌకర్యాలు కరువై విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఇక్కడి సోషల్ వెల్ఫేర్ పాఠశాలను ఏ టురునాగారం తరలించాలని డి వై ఎఫ్ ఐ ములుగు జిల్లా అధ్యక్షులు కలువల రవీందర్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి టి ఎల్ రవి డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు సాదు రాకేశ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కలువల రవీందర్, టీ ఎల్ రవి మాట్లాడుతూ మల్లంపల్లి సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో కనీస సౌకర్యాలు కరువయ్యాయని, వర్షం పడితే వర్షం నీరు అంతా విద్యార్థులపై నే పడుతుందని అన్నారు. ఈ విషయమై అధికారులకు ఎన్ని సార్లు వివరించినా పట్టించుకోవడం లేదని, సుమారు 600 మంది విద్యార్థులు ఈ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారని అన్నారు. జులై మాసంతో పాఠశాల అగ్రిమెంట్ ముగియనుందని, పాఠశాల విద్యార్థులు రోడ్డున పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే ఈ పాఠశాలను హన్మకొండ కు తరలించే ప్రయత్నం చేస్తున్నారని, ఇప్పటికైనా పాఠశాలను ఏటురునాగారం కు షిఫ్ట్ చేయాలని, లేదంటే మంత్రి సీతక్క క్యాంప్ ఆఫీస్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు జాగటి రవి, ఎస్ ఎఫ్ ఐ, డి వై ఎఫ్ ఐ నాయకులు రాకేశ్, రమేష్, బాలు, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.



## పిఏసిఎస్ సొసైటీ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

తాడ్వాయి జూలై 25మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని పిఏసిఎస్ సొసైటీ కార్యాలయాన్ని ములుగు జిల్లా సహకార సంఘం అధికారి మలోత్ సర్దార్ సింగ్,శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని స్టాక్ రిజిస్టర్, కాంప్లెక్స్ ,యూరియా ఎరువులను పరిశీలించి రైతులకు ఇబ్బంది లేకుండా సరిపడా ఎరువుల నిల్వ ఉంచాలని ఎలాంటి అవకతవకలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రస్తుతం ప్రారంభమైన వర్షాలతో రైతులకు ఎరువులు ఎక్కువగా అవసరం ఉన్నందున వెంటనే జిల్లా అధికారులకు తగిన సమాచారం అందించాలని సూచించారు. ఆయన వెంట పిఏసిఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్, సొసైటీ సీఈవో స్వాతి,వైస్ చైర్మన్ ఇందరావు లాలయ్య, డైరెక్టర్లు సిద్ది రెడ్డి, జగన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన టిఆర్ఎస్ నాయకులు

పర్వతగిరి (జూలై 25 )సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రానికీ చెందిన మండ మల్లమ్మ మరణించగా వారి పార్థివదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను మాజీ సర్పంచ్ చింతపల్లి సోమేశ్వరరావు పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. వృత్తుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని ఈ కార్యక్రమంలోఎంపీటీసీ మాడుగుల రాజు మండల పార్టీ ఉపఅధ్యక్షులు చింతల శ్రీనివాస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు వెంకన్న , మండల నాయకులు బంధారపు రంజిత్ జంగా వీరమల్లు, గ్రామ ప్రధాన కార్యదర్శి బోట్ల శ్రీకాంత్, యూత్ సోషల్ మీడియా నాయకులు చిన్నపెల్లి అజయ్ తదితరులు

## చైన్ స్నాచింగ్ వ్యక్తిని చేదించిన పర్వతగిరి పోలీసులు

పర్వతగిరి (జులై 25) సూర్య న్యూస్: పర్వతగిరి మండలం చింతనెక్కొండ గ్రామ శివారులో ఈనెల 7న మహిళ మెడలో నుండి బంగారు గొలుసును ఎత్తుకెళ్లిన ఇద్దరు వ్యక్తుల్లో మౌర్య నరేష్ అనే యువకుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ రాజగోపాల్ తెలిపారు.నిందితుడి నుండి 34 గ్రాముల పుస్తెల తాడును, సెల్ ఫోన్ ను బైక్ రికవరీ చేసినట్లు వివరించారు.

## జాతీయ అవార్డుకు ఎంపికైన నేరెళ్ల రామకృష్ణగౌడ్

### అభినందిస్తున్న ప్రజాసంఘాల నాయకులు మండల ప్రజలు



టేకుమట్ల జూలై 25 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని బూర్నపల్లి గ్రామానికి చెందిన నేరేళ్ళ రామకృష్ణగౌడ్ రాష్ట్రీయ సేవ పురష్కర్ జాతీయ ఆవార్డు 2025 కు ఎంపికైనట్లు, ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ ఫౌండర్, చైర్మన్ ఆకుల రమేష్ తెలిపారు. రామకృష్ణగౌడ్ అన్ని కులాలను ఏకం చేయడంతో పాటు, ఆయన చేసిన వివిద సామాజిక కార్యక్రమాలను గుర్తించడంతో పాటు, నాడు తెలంగాణ ఉద్యమంలో చురుగ్గ పాల్గోని రాష్ట్ర సాదనలో తనదైన ప్రతిభ కనపర్చుడం, నేడు బీఆర్ఎస్ కార్మిక శాఖ తరుపు కార్మికులను ఏకతాటిపైకి తేవడంతో పాటు వారిని చైతన్యం పరచడంతో పాటు, వారి హక్కుల కోసం పోరాడం గుర్తించి ఉత్తమ జాతీయ ఆవార్డుకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఆగస్టు 30 న హైదరాబాద్ లో జరిగే జాతీయ సమావేశంలో నేరెళ్ల రామకృష్ణకు ఈ ఆవార్డును ప్రదానం చేయనున్నట్లు ఆయన పెర్కొన్నారు. మారుమూల గ్రామమైన బూర్నపల్లి గ్రామం నుండి జాతీయ స్థాయి ఆవార్డుకు ఎంపిక కావడం పట్ల ప్రజాసంఘాల నాయకులు, మండల ప్రజలు రామకృష్ణగౌడ్ కి శుభకాంక్షలు తెలిపి అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా నేరెళ్ల రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ జాతీయ ఉత్తమ సేవా అవార్డుకు నన్ను ఎంపిక చేసిన ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ అక్కుల రమేష్ కు, కో ఫౌండర్, కోఆర్డినేటర్ కు, యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు అని అవార్డు గ్రహీత నేరెళ్ల రామకృష్ణ గౌడ్ తెలిపారు.

# దివ్యాంగుల్లో అద్భుత ప్రతిభ నైపుణ్యాలు దాగి ఉంటాయి

### అవకాశాలు కల్పిస్తే ప్రతిభకు వైకల్యం అడ్డు కాదు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




భూపాలపల్లి సూర్య ప్రతినిధి జులై 25 మేజర్ న్యూస్: దివ్యాంగుల్లో అద్భుత ప్రతిభ, నైపుణ్యాలు దాగి ఉంటాయని,అవకాశాలు కల్పిస్తే ప్రతిభకు వైకల్యం అడ్డుకాదని నిరూపిస్తారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.శుక్రవారం భారత ప్రభుత్వ సామాజిక న్యాయ, సాధికారిత మంత్రిత్వ శాఖకు చెందిన దివ్యాంగుల సాధికారత విభాగం ఆధ్వర్యంలో పర్పుల్ ఫెయిర్ 2025 ను సుభాష్ కాలనీలోని సింగరేణి కమ్యూనిటీ హాల్లో మహిళా శిశు దివ్యాంగ్గుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రప్రభుత్వ నిధులు, పథకాల ద్వారా వారి ప్రతిభకు తగిన గుర్తింపు, ప్రోత్సాహం అందించాలని అన్నారు. మొట్ట మొదటి సారిగా మన జిల్లాలో ఇలాంటి కార్యక్రమాలు



నిర్వహించడం పట్ల అభినందించారు. దివ్యాంగుల్లోని సృజనాత్మకత ను వెలికి తీయడానికి ఇదొక మంచి అవకాశమని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దివ్యాన్గుల పథకాలు ప్రతి మారుమూల గ్రామ స్థాయికి చేర్చాలని, దివ్యాన్గులను గుర్తించి వారి ప్రతిభ ఆధారంగా అవకాశాలు కపిస్తే వైకల్యం తమ ప్రతిభకు అడ్డు కాదని నిరూపిస్తారని తెలిపారు.అధికారులు దివ్యాంగుల అవసరాలను గుర్తించి, వారికి తగిన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక శిక్షణా శిబిరాలు నిర్వహించి, వారి నైపుణ్యాలను మెరుగుపరిచే దిశగా దృష్టి పెట్టాలని సూచిం చారు. దివ్యాన్గులకు పాఠశాలల్లో విద్యాబ్యాసం, వృత్తి నైపుణ్యం, భవిత కేంద్రాలు నిర్వహణ, వారికి అవసరమైన పరికరాలు అందిస్తున్నామని తెలిపారు. నేను మీకు అభయం ఇస్తున్నాను దివ్యాన్గులకు వర్తించే అన్ని పథకాలు క్షేత్ర స్థాయిలో అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అన్ని వర్గాల సమన్వయంతో అభివృద్ధి లో దివ్యాన్గులను భాగస్వాములను చేస్తూ చేయూతను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని బుద్ధిమాంద్యంతో బాధపడే దివ్యాంగుల సాధికారత కోసం నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిసేబులిటీఎస్ సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా 18 ఎన్జీవోల స్టాళ్లు ఏర్పాటు చేయగా, వారు తమ ఉత్పత్తులను ప్రదర్శించారు. యూత్ ఫర్ జాబ్స్ సంస్థ ఉద్యోగ మేళా కోసం స్టాల్ ఏర్పాటు చేసింది. అలీం కో, ఐజినిష్డ్ సంస్థలు తమ ఉత్పత్తులను ప్రదర్శించాయి. అనంతరంజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్టాళ్లు పరిశీలించి దివ్యాంగులతో ప్రత్యేకంగా ముఖాముఖీ మాట్లాడారు. అన్ని స్టాళ్లను సందర్శించి, దివ్యాన్గులు వేసిన పెయింటింగ్ కొనుగోలు చేసి నగదు చెల్లించి అభినందించారు. ఈ సందర్భంగా దివ్యాంగులుప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు.ఈ కార్యక్రమంలో 600 కంటే ఎక్కువ దివ్యాంగులు, 300 ఐ ఈఆర్ పి ఎస్, ఎన్జీవోలు తదితరులు పాల్గొన్నారు.డైరెక్టర్ డా. బి.వి. రామ్ కుమార్ దివ్యాంగులకు సౌకర్యాల కల్పన, అవసరమైన సేవల సమన్వయం కోసం ఆయన సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, డీఈఓ రాజేందర్, వాసవి క్లబ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.







# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

### రోడ్లపై నీరు నిల్వ లేకుండా చూడాలి

### గీసుగొండ ఎంపిడిఓ - పాక శ్రీనివాస్ లు

గీసుగొండ జులై 25 మేజర్ న్యూస్ (సూర్య): గతనాలుగు రోజులుగా గీసుకొండ మండలములో కురుస్తున్న వర్షాల కారణంగా గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని పరిసరాలను పరిశుభ్రంగా వుండే విధంగా పంచాయతీ కార్యదర్శులు జాగ్రత్తలు వహించాలని ఎంపిడిఓ పాక శ్రీనివాస్ లు అన్నారు.గీసుకొండ మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక తహసిల్దార్ యం.డి రియాజద్దిన్ తో కలిసి పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పై పంచాయితి కార్యదర్శులతో శుక్రవారం సమీక్షించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించాలని,బురద గా మారిన రోడ్లలో మొరం పొఇంచాలని అన్నారు.డ్రైన్ క్లినింగ్ తోపాటు బ్లీచింగ్ చల్లించాలన్నారు.ట్యాంక్ లనుశుభ్రపరిచి మంచినీటినిఅందించాలన్నారు.సీజనల్ వ్యాధుల పట్ల గ్రామస్థులకు అవగాహన కల్పిస్తూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించేటట్లు చూడాలన్నారు.కూలిపోయే ప్రమాదం ఉన్న ఇండ్లను గుర్తించి వారిని రక్షిత



ప్రాంతాలకు తరలించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రం తీసుకున్న ప్రతి లబ్ధిదారునికి అవగాహన కల్పించి ఇల్లు నిర్మాణం చేపట్టే విధంగా కృషి చేయాలన్నారు.ప్రతి కుటుంబానికి గ్రామ పంచాయతీ అధ్వర్యంలో పూలను,పండ్లను,నీడను ఇచ్చే ఆరు మొక్కలను అందించాలన్నారు.ఈ కార్యక్రమములో సుపర్డెంట్ కమలాకర్, ఎపిఓ చంద్ర కాంత్,పంచాయితి కార్యదర్శులు, ఈజియస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేటీఆర్ పర్యటన విజయవంతం చేయాలి

### బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి



గణపురం,రూరల్ జూలై 25 మేజర్ న్యూస్ సూర్య: ఈనెల 27 న జిల్లాలో మాజీమంత్రి ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు పర్యటించనున్నారని ఈ కార్యక్రమాన్ని నాయకులు కార్యకర్తలు విజయ వంతం చేయాలని బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారుమాజీ ఎమ్మెల్యే గండ్రవెంకటరమణారెడ్డి , జిల్లా పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతిల నేతృత్వంలో పార్టీ సమావేశం జరుగుతుందని ఈ కార్యక్రమానికి కేటీఆర్ హాజరుకానున్నారని ఆయన తెలిపారు.

## కుటుంబ విలువల పరిరక్షణకై హన్మకొండలో

# వైద్య అవగాహన కార్యక్రమం




**హన్మకొండ, జూలై 25, మేజర్ న్యూస్ సూర్య**

ప్రపంచ ఎఐవీఎఫ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని హన్మకొండ ప్రభుత్వ ప్రసూతి దవాఖాన సహకారంతో, కుటుంబ విలువల పరిరక్షణ, తల్లి శిశు ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు ఒక విశిష్ట కార్యక్రమం నిర్వహించారు. "భారత భవిష్యత్ కోసం కుటుంబాన్ని ఆదరిద్దాం" అనే థీమ్‌తో ఈ సమావేశం ఏర్పాటైంది. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ జలగం కావ్యరావు, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ కూరపాటి రాధిక, డాక్టర్ అంబరీష్ లతో పాటు పలువురు వైద్య నిపుణులు ప్రారంభించారు. జయ నర్సింగ్ కళాశాల విద్యార్థులు కార్యక్రమానికి విశేషంగా తోడ్పాటు అందించారు. సంఘ అభివృద్ధికి కుటుంబ నిర్మాణమే పునాది జననాల రేటు తగ్గిపోతున్న నేపథ్యంలో, సమాజంలో ఫెర్టిలిటీ ఆరోగ్యం, సమయానుకూల వైద్య సలహా, తల్లితనం పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. వైద్య నిపుణులు శాస్త్రీయంగా ఫెర్టిలిటీ ఆరోగ్యంపై తెలియజేశారు. ఆధునిక చికిత్సలపై ఉన్న అపోహలను తొలగిస్తూ, యువతకు సరైన సమాచారం అందించారు. వృక్షారోపణతో భవిష్యత్తుపై సంకేతం కార్యక్రమం సందర్భంగా వృక్షారోపణ నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకు, కుటుంబ విలువల పరిరక్షణకు ఇది చిహ్నంగా నిలిచింది. కార్యక్రమం పూర్తిగా సామాజిక ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్వహించబడింది. వైద్యుల సందేశాలు డాక్టర్ దుర్గ జి రావు మాట్లాడుతూ "ఆరోగ్యకరమైన కుటుంబం సమాజ అభివృద్ధికి మౌలిక స్థంభం. మహిళలు సమయానికి సరైన సమాచారం తెలుసుకొని ధైర్యంగా తల్లితనం వైపు సాగాలి. ఇదే మా లక్ష్యం." డాక్టర్ జలగం కావ్యరావు అభిప్రాయపడి "ఫెర్టిలిటీ అనేది కేవలం వైద్య అంశం కాదు, కుటుంబ భవిష్యత్తుతో నడిచే సమస్య. యువత, మహిళలు దీనిపై మాట్లాడేందుకు ముందుకు రావాలి. ఇదే సమాజ మార్పుకు మార్గం." ఈ కార్యక్రమాన్ని ఇతర పట్టణాలలో కూడా విస్తరించేలా చర్యలు తీసుకుంటామని నిర్వాహకులు తెలిపారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



### -పిసిసి మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్

**ఎనుమాముల, జూలై 25, మేజర్ న్యూస్ సూర్య**

భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సీజనల్ వ్యాధులు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సోషల్ మీడియా మాజీ రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ అన్నారు. 14 వ డివిజన్ ఏనుమాముల గ్రామంలో విలేకరుల సమావేశంలో మహేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు తెలంగాణ రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చిన్న పిల్లలను బయటకు వెళ్లకుండా చూడాలని, రైతులు వ్యవసాయ పనులు చేస్తున్నప్పుడు జాగ్రత్త వహించాలన్నారు. లోతట్టు ప్రాంతాలు, శిథిలావస్థ ఇళ్లలోని వారిని సురక్షిత ప్రాంతాలకుగానీ, పునరా వాస కేంద్రాలకుగానీ అధికారులు తరలించి వారికి భోజన సదుపాయం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలు అత్యవసరం అయితే తప్ప ఇళ్ళ నుండి బయటకు రావొద్దని, సీజనల్ వ్యాధులు రాకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.

## జోరుగా వానలు కురుస్తున్నాయ్...

### విద్యుత్ వినియోగదారులు జర జాగ్రత్తగా ఉండండి..
### విద్యుత్ ఏఈ కుదురుపాక రాజు...



**కేసముద్రం,జూలై 25:**

జోరుగా వానలు కురుస్తున్నాయ్... విద్యుత్ వినియోగ దారులు, రైతులు, ప్రజలు జర జాగ్రత్తగా ఉండాలని విద్యుత్ శాఖ కేసముద్రం ఏఈ కుదురుపాక రాజు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎటువంటి విద్యుత్ తీగలు తెగి పడినా, విద్యుత్ తీగలపై చెట్ల మండలు విరిగి పడినను, విద్యుత్ స్తంభాలు ఓవైపు వంగినను వెంటనే విద్యుత్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. అదేవిదంగా తడిచేతులతో స్విచ్ బోర్డులు ముట్టుకోవడం, విద్యుత్ మోటార్స్ సరి చేయడం, ఇనుప తీగేలతో ఏర్పాటు చేసిన బట్టలు ఆరవేసే తీగలను ముట్టుకోవడం చాలా ప్రమాదకరమని, విద్యుత్ సిబ్బందికి ఎటువంటి సమాచారం లేకుండా స్వతహాగా విద్యుత్ వైర్లు సరి చేయవద్దని, వ్యవ సాయ బావుల వద్ద ఏర్పాటుచేసిన విద్యుత్ మోటార్లకు ఉన్న సర్వీస్ వైర్లు,స్టాటర్స్,మోటర్లు సొంతగా రిపేర్ చేయవద్దని,తడి చేతులతో ముట్టుకుంటే విద్యుత్ షాక్ కు గురయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. వ్యవసాయ బావులు,బోరుల వద్ద నాణ్యమైన సర్వీస్ వైర్లు మాత్రమే వాడాలని, అజాగ్రత్తతో వ్యవహరిస్తే వెలుగుల నిచ్చే విద్యుత్తే జీవితాల్లో అంధకారం నింపుతుందని విద్యుత్ శాఖ కేసముద్రం ఏఈ కుదురుపాక రాజు విద్యుత్ వినియోగ దారులకు సూచించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల కేసముద్రం దోస్త్ ప్రత్యేక విడత ప్రవేశాలు..



**కేసముద్రం, జూలై 25:**

డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ (డి ఓ ఎస్ టి) ప్రత్యేక ప్రవేశాలు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రాజు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25 నుండి 31 వరకు కళాశాలలో రిజిస్ట్రేషన్ చేసుకుని బి.ఎ, బి.కాం,బీ.ఎస్సీ కోర్సులలో ప్రవేశం పొందవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు. డిగ్రీలో అడ్మిషన్ల కోసం విద్యార్థులు ఈ చివరి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని, వివరాలకు 7780701084, 7995911680 నంబర్లను సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రాజు తెలిపారు.

## పంది పంపు వాగు బ్రిడ్జి క్రింద చెత్త,కట్టెలు తొలగింపు.

### -తహాశీల్దార్ నాగరాజు.



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జులై 25.**

మూడు రోజులుగా ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు పంది పంపుల వాగు,మసివాగులు ప్రమాద సూచికను దాటి ప్రవహిస్తూ ఉన్నాయి. పంది పంపుల వాగు అల్లిగూడెం వద్ద బ్రిడ్జి క్రింద చెత్తా చెదారం నీటి ప్రవాహానికి అడ్డుగా ఉండటంతో వరద నీరు సమీప ప్రాంతం మొత్తం పోటెత్తి నీరు బ్రిడ్జి పై నుండి వెళ్ళుటను గమనించిన తాహశీల్దార్ నాగరాజు శుక్రవారం సంఘటన ప్రాంతాన్ని సందర్శించి జెసిబి యంత్ర సహాయంతో అడ్డుగా ఉన్న వాటిని తీసివేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు ప్రమాదకరంగా పొంగి ప్రవహిస్తున్నాయని, అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరూ బయటికి రావద్దని, చేపల వేటకు వాగుల వెంట వెళ్లకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, విద్యుత్ స్తంబాల వద్ద తీగలను తాకవద్దని ప్రజలను కోరారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే బాధ్యత ఉపాధ్యాయులదే



**శాయంపేట, జులై 25,మేజర్ న్యూస్ సూర్య :**

ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి డి వాసంతి అన్నారు. శుక్రవారం పత్తిపాక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పత్తిపాక కాంప్లెక్స్ మీటింగుకు ముఖ్యఅతిథిగా డి ఇ ఓ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకొని వచ్చే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. ప్రతి ఉపాధ్యాయుడు పాఠశాలలో విద్యానభ్యశిస్తున్న విద్యార్థుల పట్ల బాధ్యతాయుతంగా వారిలో ప్రతిభనుగుర్తించి విద్యా బోధన చేయాలనీ సూచించారు. సమావేశంలో హనుమకొండ జిల్లా సమగ్ర శిక్ష గుణాత్మక విద్య కోఆర్డినేటర్ డాక్టర్ బి మన్మోహన్, శాయంపేట మండల విద్యాశాఖ అధికారి భిక్షపతి, ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీమతి అనిత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,ఆర్ పి లు అంజని, నారాయణ, అశోక్, మనోజ్, సురేందర్ మరియు కాంప్లెక్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కపిల్ ను పరామర్శించిన గుడిపూడి నవీన్

**మరిపెడ,జూలై 25,మేజర్ న్యూస్(సూర్య):ం**



మరిపెడ మండలం భూక్య తండా గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ భూక్యా సేవ్య నాయక్ కుమారుడు భూక్యా కపిల్ ఇటీవల కాలికి సర్జరీ చేయించుకున్నారని విషయం తెలుసుకొని వారిని పరామర్శించిన జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు వారి వెంట సేవ్య నాయక్ తదితరులు ఉన్నారు

# విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపరిచే బాధ్యత ఉపాధ్యాయులదే...

## తాళ్లపూసపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య...



**కేసముద్రం, జూలై 25:**
విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపరిచే బాధ్యత ఉపాధ్యాయులదని తాళ్లపూస పల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య అన్నారు. శుక్రవారం తాళ్లపూసపల్లి జడ్పీ హైస్కూల్ నందు కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కోట కనకయ్య మాట్లాడుతూ.. విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా గురువారం ఖమ్మంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం.. పాఠశాలలో ఉపాధ్యాయుల బోధన పద్ధతులు మెరుగ్గా ఉండాలని, పాఠశాల గోడలపై అవసరమైన చార్టులు అమర్చాలని, కిచెన్ షెడ్, కిచెన్ గార్డెన్, టాయిలెట్స్,వాటర్ టాప్స్ శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. యుడైస్, ఎఫ్ఆర్ఎస్,అపార్, అడ్మిషన్స్ వివరాలు 100 శాతం అప్డేట్ చేయాలని, ఎండిఎం,స్టాక్,అటెండెన్స్, అడ్మిషన్ రిజిస్టర్లు అప్డేట్ చేయాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు టీచర్స్ డైరీ మెయింటైన్ చేయాలని తెలిపారు. ఉపాధ్యాయులు అంకిత భావం, వృత్తినిబద్ధతతో పనిచేసి విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలని, చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా ఆర్పీలు వట్నాల సత్యనారాయణ, రామారావు పాఠశాలలో గ్రంథాలయ నిర్వహణ గురించి ఉపాధ్యాయులకు వివరించారు. ఈ సమావేశంలో రంగాపురం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరి గోపాల శ్రీధర్,బేరువాడ, అన్నారం ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బీరం జనార్ధన్ రెడ్డి, బత్తుల శ్రీధర్, సీఆర్పీ నేరెళ్ల పద్మ తోపాటు స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నాగన బోయిన వెంకటేశ్వర్లు, ఓమ సంతోష్, వై.లక్ష్మణ మూర్తి,జి.కోటేశ్వర్, వై.అశోక్,షేక్ రఫీ పాషా, వి.శ్రీధర్ స్వామి, కె.శ్రీనివాస్,బి.ప్రమీల, ఎ.కరుణ,ఓ.పద్మశ్రీ, జి.శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య కార్మిక సంఘం జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

## జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగెల రమేష్



**పాలకుర్తి జూలై 25 మేజర్ న్యూస్ (సూర్య)**
పాలకుర్తి మండల కేంద్రంలో శుభం ఫంక్షన్ హాల్లో నేడు 26వ తేదీన జరగబోయే తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం జనగామ జిల్లా 3వ మహాసభలు జయప్రదం చేయాలని ఆసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగెల రమేష్, పాలకుర్తి మాజీ ఉపసర్పంచ్ తరాల చంద్రబాబు తో కలిసి ఈరోజు పాలకుర్తి చౌరస్తాలో ఉన్న చేపల మార్కెట్ ను సందర్శించి వారి సమస్యలు తెలుసుకొని ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మునిగెల రమేష్ మాట్లాడుతూ మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగే జిల్లా మహాసభలు ఎంతో ప్రాధాన్యత సంచరించుకుంటుందని మూడు సంవత్సరాల కాలంలో సంఘం చేసిన పోరాటాలను సమీక్షించుకుంటూ భవిష్యత్తు మూడు తరాలకు ఉద్యమాలకు రూపకల్పన చేస్తామని అన్నారు గత మూడు సంవత్సరాల కాలంలో సంఘం జనగామ జిల్లాలో అనేక ఉద్యమాలు నిర్వహించిందని ముఖ్యంగా ఉచిత చేప పిల్లలకు బదులుగా సొసైటీలకు నగదు బదిలీ చేయాలని జిల్లా కేంద్రంతో పాటు ప్రతి మండల కేంద్రంలో అధునాతన చేపల మార్కెట్లును నిర్మించాలని మహిళా సొసైటీలకు 10 లక్షల రుణ సౌకర్యం కల్పించాలని యన్.సి.డి.సి ద్వారా మత్స్యకారులకు టూవీలర్, ఫోర్ వీలర్ వెహికల్ ఇవ్వాలని 50 సంవత్సరాలు దాటిన మత్స్యకారులకు పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని ఇంకా అనేక డిమాండ్లతో ఉద్యమాలు నిర్వహించిందని సొసైటీల రక్షణ కొరకు సంఘం అండగా నిలిచిందని వారి సమస్యల పరిష్కారం కోసం ఎప్పటికప్పుడు జిల్లాలో పర్యటనలు చేసి ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు మరియు అధికారుల దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు రాజకీయంగా, స్థానిక ఎన్నికల్లో మత్స్యకారులకు అన్ని రాజకీయ పార్టీలు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వల ముందు అనేక సమస్యలు వివరించి డిమాండ్ చేసిన ఏకైక సంఘం మత్స్య కార్మిక సంఘం అని ఆయన అన్నారు.మత్స్యకారుల చైతన్యం కోసం అనేక సమావేశాలు నిర్వహించామని భవిష్యత్తులో సంఘం జిల్లాలో మరింత ముందుకు తీసుకు పోవడం కోసం మత్స్యకారుల ఐక్యత కోసం వారి సమస్యల పరిష్కారం కోసం నిలబడతామని అన్నారు జిల్లావ్యాప్తంగా 300 మంది ప్రతినిధులతో మహాసభలు జరుగుతాయని మహాసభ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు మత్స్యకారులు పాల్గొని ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.



# జనగామ జిల్లా ఫోటోగ్రాఫర్ యూనియన్ జిల్లా ఆర్గనైజర్ గా లక్ష్మణ్

**పాలకుర్తి జూలై 25 మేజర్ న్యూస్ (సూర్య)**
పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన రాపోలు లక్ష్మణ్ జనగామ జిల్లా ఫోటోగ్రాఫర్స్ యూనియన్ జిల్లా ఆర్గనైజర్ గా ఎన్నికయ్యారు. జిల్లా ఫోటోగ్రాఫర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కామని రాము, కార్యదర్శి కొంపెల్లి భాస్కర్, కోశాధికారి ఉడుగుల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా ఫోటోగ్రాఫర్స్ యూనియన్ లో పాలకుర్తి నుండి ఎంపికైన రాపోలు లక్ష్మణ్ ను మండల ఫోటోగ్రాఫర్స్ అధ్యక్షులు రాపోలు రాంబాబు, ఉపాధ్యక్షులు గుడికందుల నరేష్, కార్యదర్శి గజ్జి రాజు, సహాయ కార్యదర్శి అశోక్, కోశాధికారి చిరుమల బాబు, సీనియర్ ఫోటోగ్రాఫర్లు పట్టూరి శ్రీనివాస్, ఎడవెల్లి వెంకన్న, బొమ్మగాని ప్రదీప్, జీడి నరేష్, వర్ధమాన్ శ్రీనివాస్ తో పాటుగా మిగతా ఫోటోగ్రాఫర్లు అభినందనలు తెలిపారు.

# బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకుంటాం

**బిఆర్ఎస్వి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు గుగులోతు రవినాయక్**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారావత్ భాస్కర్**



**మహబూబాబాద్ టౌన్ జూలై 25 మేజర్ న్యూస్ (సూర్య)**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వికాస్ ఇంటర్ విద్య సంస్థ నందు బిఆర్ఎస్వి నియోజకవర్గ ఇంచార్జి బండి దీపక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల తెలంగాణకు జరిగే నష్టం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.చంద్రబాబు మరియు రేవంత్ రెడ్డి చీకటి ఒప్పందం వల్ల తెలంగాణకు తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు. కేంద్రం ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆపకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. బనకచర్ల పేరుతో తెలంగాణ ప్రాంత నీటిని ఆంధ్రకు తరలించే కుట్రను, జరుగుతున్న అన్యాయంపై తెలంగాణ సమాజానికి వివరించాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు కుట్రలను తిప్పికొట్టకపోతే భవిష్యత్ తరాలు తీవ్రంగా నష్టపోతారని అన్నారు.ఈ కార్యక్రమంలో చిన్నగూడూరు మండల నాయకులు బాదావత్ సురేష్. బానోత్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సోమేశ్వర ఆలయంలో శ్రావణమాసం తొలిరోజు పూజలు

**స్వామివారి దర్శించుకున్న వర్ధన్నపేట ఏసిపి దంపతులు**



**పాలకుర్తి జూలై 25 మేజర్ న్యూస్ (సూర్య)**
పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రావణమాసం తొలి రోజు గణపతి పూజ,ఏకాదశ రుద్రాభిషేకంతో స్వామివారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని వర్ధన్నపేట ఏసిపి అంబటి నరసయ్య దంపతులు దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు,ఆలయ సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న శర్మ, దేవగిరి రమేష్ శర్మ,దేవగిరి అనిల్ శర్మ ,మత్తగజం నాగరాజు,సిబ్బంది ఓం ప్రకాష్,రాములు,రమేష్ భక్తులు పాల్గొన్నారు.

## ఇంటింటా శ్రావణ శోభ

**హసన్ పర్తి, జూలై25, మేజర్ న్యూస్ (సూర్య).**
పరమ పవిత్రమైన శ్రావణ మాసం ప్రారంభంను పురస్కరించుకొని శుక్రవారం జిల్లా ఆర్యవైశ్య మహిళా ఉపాధ్యక్షురాలు చకిలం సులోచన నివాసంలో శ్రావణ లక్ష్మి(శ్రీమహాలక్ష్మి)విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని లలితా సహస్ర పారాయణం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చకిలం సులోచన మాట్లాడుతూ.. ఈ మాసంలో ప్రతి ఇల్లు ఆలయాలను తలపించే విధంగా గృహల్లో పూజలు, వ్రతాలు నిర్వహిస్తారని, సకల దేవతలకు ప్రీతికరమైన ఈ మాసంలో మంగళ గౌరీ వ్రతం, వరలక్ష్మి వ్రతాల వల్ల చక్కని ఫలితాలుంటాయని అన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న మహిళలందరికి పసుపు బొట్టు, పండ్లు, గాజులు, జాకెట్ ముక్కలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చకిలం భార్గవి, సోమా సంతోషి, రెబెల్లి వనమాల, రేబెల్లి స్వాతి, చల్ల లత, గుండమీది విజయ, సంద్రు నిరోషా, గందె సరస్వతి, సుద్దాల రజిని, చిదర పద్మ, కడిపికొండ అరుణ, అప్పని సంధ్య, తోట స్వప్న, వీసం పద్మజ, పోలు వరలక్ష్మి, చిదర సాయితి తదితర మహిళలు పాల్గొన్నారు.



# వాహనాల తనఖాతో ఫైనాన్స్ దందా!

**వాహనాలు తాకట్టు పెట్టుకుని అధిక వడ్డీలకు అప్పులు**
**మండల వ్యాప్తంగా కొనసాగుతున్న దోపిడి**
**పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బాధితుడు**



**భీమదేవరపల్లి, జూలై 25(మేజర్ న్యూస్ సూర్య):**
ప్రజల అవసరాలను ఆసరా చేసుకోని వాహనాలు తాకట్టు పెట్టుకోని అధిక వడ్డీతో అడ్డగోలుగా దోచుకుంటూ మధ్యవర్తులను, బకాయిదారులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వేధింపులు భరించలేక బాధితులు పోలీసులను ఆశ్రయిస్తున్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ, సాయినగర్, ముల్కనూర్ కేంద్రంగా వాహానాల తాకట్టు వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతోంది. కొత్తకొండ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి, గొల్లపల్లి గ్రామానికి చెందిన ఒక రాజకీయ నాయకుడు, వేలేరు మండలంకు చెందిన ఒక మాజీ ప్రజా ప్రతినిధి ప్రజల అవసరాలను ఆసరా చేసుకోని ద్విచక్రవాహానాలు, కార్లు తాకట్టు పెట్టుకుని అధిక వడ్డీకి అప్పులు ఇస్తున్నారు. అప్పు ఇచ్చే సమయంలో చార్జీల పేరిటా మొదటగా మూడు వేలకు పైగా ఇచ్చే మొత్తం నుండి తీసేసుకుంటారు. వాహానాలకు సంబంధించిన ఒరిజినల్ ఆర్సీ, డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు ఒక వ్యక్తిని మధ్యవర్తిగా ఒప్పందం చేసుకుంటున్నారు. రోజుకు ఐదు వందల చొప్పున వడ్డీ పేరుతో దోపిడికి పాల్పడుతున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు వడ్డీ చెల్లించడంలో ఆలస్యమైతే నానాబూతులు తిడుతూ ఇంటికి వచ్చి మహిళలను చూడకుండా వేధింపులకు గురి చేస్తున్నారని ధర్మారం గ్రామానికి చెందిన వంశీ అనే యువకుడు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. సంబంధిత అధికారులు స్పందించి ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### డిసిసిబి మేనేజ్మెంట్ కమిటీ సమావేశంలో పాల్గొన్న

# టీజీ క్యాబ్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు



**హనుమకొండ, జూలై 25, మేజర్ న్యూస్ సూర్య**
వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మేనేజ్మెంట్ కమిటీ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ లిమార్నెనీ రవీందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఆర్థిక లావాదేవీలపై, టర్నోవర్స్, జిల్లాలోని డిసిసిబి బ్యాంకుల పని తీరు , పురోగతి పై,గత పాలకవర్గ సమావేశపు తేదీ నుండి జరిగిన ఆర్థిక లావాదేవీలను, రుణాల మంజూరు అనుసరిస్తూ మరియు 2024 - 25 ఆర్థిక సంవత్సరం సంబందించిన ఆడిట్ పురోగతిని పరిశిలించి సలహాలు సూచనలు అందజేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర రెడ్డి, డైరెక్టర్లు హరిప్రసాద్, జగన్ మోహన్ రావు, రాజేశ్వర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, మాడుగుల రమేష్, దొంగల రమేష్, నాయిని రంజిత్, ఉపేందర్ రెడ్డి, గోపాల్ రావు, యాదగిరి రెడ్డి, నర్సింగ రావు, శ్రీనివాస్, రవిరాజు, మురళి, ప్రొఫెషనల్స్ డైరెక్టర్ నరేందర్, ప్రదీప్ చందర్ , నాబార్డ్ డీడీఎం చంద్ర శేఖర్, సీఈఓ వజీర్ సుల్తాన్, జిఎం,ఉషా శ్రీ పద్మావతి, టీజీ క్యాబ్ జిఎం లత,డిజిఎం అశోక్, ఎజీఏం మధు,గొట్టం స్రవంతి, రాజు,గంప స్రవంతి, కృష్ణమోహన్, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్ సదయ్య..

### ఏఎస్ఐ సదయ్యను అభినందించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్..

**కేసముద్రం, జూలై 25:**
కేసముద్రం పోలీస్ స్టేషన్ నందు హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఆర్ సదయ్య (పీసీనెం.2016) ఇటీవల అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏఎస్ఐ) గా పదోన్నతి పొందారు. శుక్రవారం ఏఎస్ఐ సదయ్య జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేక న్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అంద జేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ ఏఎస్ఐ సదయ్యను అభినందించి, ప్రజలతో మమేకమయ్యే విధంగా పనిచేయాలని, పోలీస్ శాఖపై ప్రజల్లో నమ్మకాన్ని మరింతంగా బలపరచాలని, సేవలో నిష్ట నిజాయితీకి ప్రాధాన్యత ఇవ్వాలని, యువ పోలీస్ సిబ్బందికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. కాగా సదయ్య ఏఎస్ఐగా పదోన్నతి పొందడం పట్ల కేసముద్రం ఎస్ఐ మురళీధర్ రాజ్,పోలీసు సిబ్బంది ఏఎస్ఐ సదయ్యను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.



## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన పాలకుర్తి సిఐ జానకిరామ్ రెడ్డి..

**పాలకుర్తి జూలై 25 మేజర్ న్యూస్ (సూర్య)**



వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్,వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ ఆదేశాల మేరకు పాలకుర్తి మండలకేంద్రంలోని ఎరువులు, పెస్టిసైడ్స్ దుకాణాలను వ్యవసాయ శాఖ మరియు పాలకుర్తి పోలీస్ లు సంయుక్తంగా తనిఖీ చేసి యూరియా స్టాక్ ను పాలకుర్తి సీఐ జానకిరామ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎవరైనా యూరియాను బ్లాక్ చేసి రైతులకు విక్రయించకుండా చేస్తే అటు వంటి షాపులను సీజ్ చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ తనిఖీ లో కార్యక్రమంలో పాలకుర్తి ఎస్ఐ పవన్ కుమార్,ఏఈఓ రాధిక,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ పంచాయతీ ఆపరేటర్లకు వేతనాలు చెల్లించాలి

**ఎంపీడీవోకు వినతి పత్రం అందజేసిన ఆపరేటర్లు**



**పాలకుర్తి జూలై 25 మేజర్ న్యూస్ (సూర్య)**
ఈ పంచాయతీ ఆపరేటర్లకు పెండింగ్ వేతనాలు చెల్లించి ఆపరేటర్లను ఆదుకోవాలని పంచాయతీ ఆపరేటర్ల సంఘం ప్రభుత్వాన్ని కోరింది. శుక్రవారం మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రవీందర్ కు ఈ పంచాయతీ ఆపరేటర్లు పెండింగ్ వేతనాలు చెల్లించడంతో పాటు పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఈ పంచాయతీ ఆపరేటర్ ఉమామహేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 1569 మంది ఆపరేటర్లు ఈ పంచాయతీ ఆపరేటర్లుగా సేవలు అందిస్తున్నారని తెలిపారు. 22,750 కి బదులు 19500 ఖాతాలో జమ చేస్తున్నారని అన్నారు. ఇలా వేతనాలు వేయడంతో గత మూడు నెలలుగా ప్రభుత్వం ఈ పంచాయతీ ఆపరేటర్లకు వేతనాలు చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారింది అన్నారు. ఈ పంచాయతీ ఆపరేటర్లకు హెచ్ఆర్ పాలసీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ పంచాయతీ ఆపరేటర్ల పెండింగ్ వేతనాల విడుదలతో పాటు సమస్యల పరిష్కరించుటకు ప్రభుత్వ నివేదికను అందజేయాలని ఎంపీడీవోను కోరారు. ఈ కార్యక్రమంలో ఈ పంచాయతీ ఆపరేటర్లు ఎన్ సందీప్,ఎస్ రవీందర్, ఏనుగుతల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత...

**తరిగొప్పుల జూలై 25 మేజర్ న్యూస్ సూర్య**



మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన పల్లె మహాలక్ష్మి (38) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కనీసం వైద్యం చేసుకోలేని పరిస్థితిలో గురువారం మృతి చెందారు. గ్రామానికి చెందిన గుంటి బ్రదర్స్ అండ్ ఫ్యామిలీ మహాలక్ష్మి మరణ వార్తలు తెలుసుకొని బాధిత కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించి రూపాయలు 20,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంటి బ్రదర్స్ అండ్ ఫ్యామిలీ ఎల్లవేళలా బాధిత కుటుంబానికి అండగా ఉంటుందని భరోసాని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుంటి వారి కుటుంబ సభ్యులు, పల్లె సంజయ్ యాదగిరి అయోధ్య భక్తిని జగన్ కమలహాసన్ తదితరులు పాల్గొన్నారు

# మునక మాకు మున్నేరు జలాలు మీకా..?



**-మున్నేరు జలాలు పాలేరుకు తరలింపు ఖమ్మం జిల్లా మంత్రుల జలదోపిడీకి పరాకాష్ట.**

**-సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మాజీ జెడ్పీటీసి గౌని ఐలయ్య.**

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జులై 25.**

–ఉమ్మడి వరంగల్,ఖమ్మం జిల్లాల అనేక వాగుల,ఉపనదుల సమాహారం మున్నేరు.పాకాల ఏరుకు వట్టేరు,బయ్యారం అలిగేరు కలిసి మున్నేరుగా మారిన చోట ముల్కనూరు సమీపంలో మున్నేరు ప్రాజెక్టు నిర్మిస్తే ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గార్ల,కామేపల్లి, కారేపల్లి ఖమ్మం రూరల్,అర్బన్ మండలాలతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని డోర్నకల్ మండలానికి సాగునీటితో పాటు తాగునీటి అవసరాలు కూడా తీరుతాయి.35 రెవిన్యూ గ్రామాల ప్రజలు గత ఐదు దశాబ్దాలుగా ఈ ప్రాజెక్టు కోసం కలలు కంటున్నారు. ప్రారంభంలో చంద్రగిరి ప్రాజెక్టుగా,తర్వాత రెండేర్ల గడ్డ ప్రాజెక్టుగా,చివరకు మున్నేరు ప్రాజెక్టుగా పిలవబడుతున్న ఈ ప్రాజెక్టు అనేక దశాబ్దాల పాటు సర్వేల పేరుతో కాలయాపనకు గురైంది.చిట్ట చివరకు 2009 జూన్ 24వ తేదీన నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జీవో నెం:1076 ద్వారా131.67 కోట్లు ఈ ప్రాజెక్టును మంజూరు చేశారు.ఆరు మండలాల పరిధిలో 30,406 ఎకరాలకు సాగునీరు అందించటంతో పాటు బయ్యారం రక్షణ స్టీల్స్ కు అవసరమైన నీటిని కూడా సరఫరా చేసే లక్ష్యంతో ప్రతిపాదించబడిన ఈ ప్రాజెక్టు నిర్మాణమైతే తమ కల నెరవేరుతుందని ప్రజలు ఆశించారు.కానీ వైయస్ రాజశేఖర్ రెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలో మరణించడంతో ఈ ప్రాజెక్టు మూలన పడింది. అటు తర్వాత ఈ ప్రాజెక్టు కోసం రిప్రజెంటేషన్లు, ఆందోళనలు కొనసాగినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం గోదావరి నదిపై చేపట్టిన రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ ప్రాజెక్టుల క్రింద మున్నేరు ప్రతిపాదిత మేజర్ ఆయకట్టు సాగులోకి వస్తుందని,అందువలన ఈ ప్రాజెక్టుకు అంత ప్రాధాన్యత లేదని పక్కన పెట్టేశారనీ, రాజీవ్ సాగర్,ఇందిరా సాగర్ పనులు నడుస్తున్న క్రమంలో తెలంగాణ స్వరాష్ట్రంగా ఏర్పడి,తెలంగాణలో కేసీఆర్ నాయకత్వంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ప్రాజెక్టులను నిలిపివేసింది. ఇందిరా సాగర్,రాజీవ్ సాగర్ ప్రాజెక్టులను రీడిజైన్ చేసి సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును రూపొందించింది. 2016 ఫిబ్రవరి 16వ తేదీన ముఖ్యమంత్రి కేసీఆర్ టేకులపల్లి మండలం రోళ్ళపాడు చెరువులో సీతారామ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించే లక్ష్యంతో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు రూపకల్పన చేయబడిందని ఆ సందర్భంగా కేసీఆర్ ప్రకటించారు.ఆనాడు విడుదల చేసిన డిపిఆర్ నివేదికలో ఫస్ట్ ఫేజ్ లోనే రోళ్ళపాడు,బయ్యారం,గార్ల చెరువులకు నీళ్లు అందిస్తామని పేర్కొన్నారు.కాని ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోకుండా 34 నెలల్లో పూర్తి చేస్తామన్న ప్రాజెక్టు10సంవత్సరాలుగా సాగుతూనే వుందనీ 14వేల కోట్ల అంచనా వ్యయం 20వేల కోట్లకు చేరి అందులో 10వేల కోట్లకు పైగా ఖర్చు అయినా కొత్తగా ఒక్క ఎకరానికి కూడా నీళ్ళివ్వలేదు.ప్రాజెక్టు లక్ష్యాన్ని నీరుగార్చి సీతారామ ప్రాజెక్టును కృష్ణా నది ఆయకట్టు స్థిరీకరణ ప్రాజెక్టుగా మార్చి వేశారు.ముఖ్యమంత్రి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన రోళ్ళపాడు,బయ్యారం,గార్ల చెరువులను డిజైన్ నుండి తొలగించి మొదటి ఫేజ్ పనులను పక్కనబెట్టి రెండవ ఫేజ్ పనులైన కృష్ణా ఆయకట్టు స్థిరీకరణ పనులను చేపట్టి పూర్తి చేసే దశకు చేరుకొన్నారు.దీని వలన భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల ఏజన్సీ రైతాంగానికి తీరని అన్యాయం జరిగిందనీ,దీనితో అటు మున్నేరు ప్రాజెక్టు రాక ఇటు సీతారామ ద్వారా నీరు వస్తాయనుకొన్న గోదావరి జలాలు చేజారిపోయిన స్థితిలో ప్రతిపాదిత మున్నేరు ప్రాజెక్టు ఆయకట్టు రైతులు నిరాశలోకి కూరుకుపోయారు. ఈ స్థితిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం హఠాత్తుగా మున్నేరు ప్రాజెక్టు నిర్మాణానికి 17-5-2025న 162.54 కోట్లు కేటాయిస్తూ జీవో నెంబర్ 98 విడుదల చేసింది.ఇందులో ఆంతర్యం ఏమిటంటే మున్నేరు ప్రాజెక్టు నీళ్లు సరాసరి పాలేరు జలాశయానికి పంపించడం కోసం మాత్రమే ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపడుతున్నట్లు ప్రకటించడం.మున్నేరు నుండి వృథాగా సముద్రంలో కలుస్తున్న పది టీఎంసీల నీటిని గ్రావిటీ కాల్వల ద్వారా సీతారామ ప్రాజెక్టు పాలేరు లింకు కెనాల్ కు అనుసంధానం చేసి 2.54 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరపబోతున్నట్టు రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.ఈ ప్రాంత ప్రజల ఆశలపై నీళ్లు చల్లి,ఈ ప్రాంత భూములకు మున్నేరు నీరు చుక్క కూడా ఇవ్వకుండా, ఏనాడూ కనీస పరిశీలనలో లేని పాలేరుకు తీసుకుపోవటం విస్మయాన్ని కలిగిస్తుంది.పరివాహక ప్రాంత సమీప మండలాల అవసరాల కోసం ఐదు దశాబ్దాలుగా నలుగుతున్న ప్రాజెక్టు మున్నేరు ఇప్పటి వరకు జరిగిన ప్రతిపాదనలు, సర్వేలన్నీ ఈ ప్రాంత సాగునీటి అవసరాల కోసం జరిగినవే.ఇప్పటివరకు వున్న ప్రతిపాదనల ప్రకారం మున్నేరు ప్రాజెక్టు నిర్మాణం చేపడితే సీతారామ ప్రాజెక్టు కింద దగా పడిన ఆరు మండలాలకు సాగునీరు అందించవచ్చు.అలాగే ప్రాజెక్టు నుండి తక్కువ ఖర్చుతో లిఫ్ట్ ద్వారా ఆరు కిలోమీటర్ల దూరంలో వున్న బయ్యారం చెరువుకు నీళ్ళిస్తే ఆ చెరువు ద్వారా గార్ల చెరువుతో పాటు15 చిన్న చెరువులు,కుంటలకు నీళ్లు ఇవ్వవచ్చు.వందేళ్ల చరిత్ర కలిగిన పాలేరు చెరువు ఇప్పటికే నాగార్జునసాగర్ ద్వారా కృష్ణా జలాలతో అనుసంధానించబడి రిజర్వాయర్ గా మారింది.దాని క్రింద గల ఆయకట్టు స్థిరీకరణ కోసం ఆదివాసీ ప్రాంతానికి అన్యాయం చేస్తూ కృష్ణా బేసిన్ లో ఉన్న పాలేరుకు గోదావరి జలాలను సీతారామ ప్రాజెక్టు ద్వారా తీసుకెళ్తున్నారు.ఇప్పుడు అదనంగా మున్నేరు నీళ్ళను కూడా తరలించుకుపోవటం ఖమ్మం జిల్లా మంత్రుల జలదోపిడీకి పరాకాష్ట. తెలుగుదేశం,బిఆర్ఎస్ ప్రభుత్వాలలో క్యాబినెట్ మంత్రిగా పనిచేసి,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా మంత్రిగా కొనసాగుతున్న తుమ్మల నాగేశ్వ రరావు గోదావరి జలాలను కృష్ణా ఆయకట్టుకు మళ్ళించి తన జన్మధన్యమైందని ప్రకటించు కొంటున్నాడు.రాష్ట్ర క్యాబినెట్ లో కీలక పాత్ర పోషిస్తున్న ఖమ్మం జిల్లా కు చెంది న మరో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అవసరం లేకపోయినా,ఎవరూ అడగకపోయినా తన పాలేరు నియోజకవర్గ ప్రజల మెప్పు కోసం,జిల్లాలో తనదైన ముద్ర కోసం మున్నేరు జలాలను పాలేరుకు తరలించటానికి పూనుకొన్నాడు. కొండనాలుకకు మందు వేస్తె ఉన్న నాలుక ఊడ బెరికిన చందంగా ఇరువురు మంత్రులు గోదావరి జలాలను ఏజెన్సీ ప్రాంతానికి రాకుండా చేయడమే కాక ఈ ప్రాంత అవసరాలు తీర్చాల్సిన మున్నేరు జలాలను కూడా వారి ప్రాంతాలకు తీసుకెళ్లడం పక్షపాతమే కాక అధికార దుర్వినియోగం కూడా. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నీళ్లు, నిధులు, నియామకాలలో అన్యాయం జరుగుతుందని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం ముందుకు వచ్చింది. ఇప్పుడు స్వరాష్ట్రంలో అధికారంలో ఉన్న వాళ్లు తమ ప్రాంత అభివృద్ధి కోసం వెనుకబడిన ఆదివాసీ ప్రాంతాల ప్రజల నోట్లో మట్టి కొడుతూ నీళ్లన్నీటిని తరలించకపోతున్నారు.ఇది క్షమించరాని నేరం.తలాపున ఉన్న నీటిని తమ సాగునీటి అవసరాలకు వాడుకోవడం ఆ ప్రాంత ప్రజల హక్కు. మున్నేరు జలాలు ముమ్మాటికి పరివాహక,పరిసర ప్రాంతాల ప్రజలవే.వారి అవసరాలు తీరిన తర్వాతనే మిగతా ప్రాంతాలకు వినియోగించుకోవాలి. మున్నేరు జలాల అక్రమ తరలింపుకు వ్యతిరేకంగా ఐక్య ఆందోళనకు పూనుకోవాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు 'మున్నేరు జల రక్షణ కమిటీ'గా ఏర్పడి ఆందోళనకు సిద్ధమవు తున్నాయి.ప్రజలు, ప్రజాస్వామికవాదులు వీరి న్యాయమైన పోరాటానికి మద్దతు పలకాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మాజీ జెడ్పీటిసి గౌని ఐలయ్య అన్నారు.

---

### ఆత్మకూరు పంచకూట శివాలయంలో

# శ్రావణ మాస ఆరంభ పూజలు

**శుక్రవారం ప్రారంభించడం ఎంతో ఆనందదాయకం**

**మహాదేవ సమేత భవాని మాతకు ఒడిబియ్యం కార్యక్రమం ప్రత్యేకం**

**అర్చకులు శరత్ శర్మ ,శ్రావణ్ శర్మలు**

**ఆత్మకూరు జూలై 25, మేజర్ న్యూస్ (సూర్య):**

శ్రావణ శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని పంచలింగాల శ్రీ శ్రీ పార్వతి సమేత మహాదేవ స్వామి ఆలయంలో శ్రావణ మాస ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అర్చకులు వేదమంత్రాల మధ్య శ్రావణమాస ఉత్సవాలు ప్రారంభం కాగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహాదేవస్వామికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్వతి అమ్మవారికి ఓడి బియ్యం కార్యక్రమం నిర్వహించగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు వచ్చునూరు శరత్ శర్మ , శ్రావణ్ శర్మలు మాట్లాడుతూ శ్రావణమాసం అంతా కూడా ప్రత్యేక పూజలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు.ప్రతి సోమవారము స్వామివారికి ప్రత్యేక రుద్రాభిషేకాలు, శుక్రవారం అమ్మవారికి ఓడి బియ్యం పోయడం, తదితర విశేష పూజలు, లలితా సహస్రనామ పారాయణం , కుంకుమ పూజలు తదితర కార్యక్రమాలు నిర్వహించ నున్నామని పేర్కొన్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కాగలరని కోరారు.



---

## వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి.

**సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.**

**అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో.**

**కురవి జూలై 25,మేజర్ న్యూస్ (సూర్య ):**

వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. శుక్రవారం కురవి మండలంలోని బలపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆరోగ్య కేంద్రంలోని మందుల స్టోర్ గదిని, సిబ్బంది హాజరు వివరాల పట్టిక, ఇన్ పేషెంట్ ఔట్ పేషెంట్ ఓపీ రిజిస్టర్ లను ఆయన పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సబ్ సెంటర్ల వారీగా ప్రజల యొక్క హెల్త్ వివరాలను సేకరించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రత్యేక మెడికల్ క్యాంపులను నిర్వహించాలని సూచించారు.ఆరోగ్య కేంద్ర పరిధిలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించి మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజలకు అందించే వైద్య ఆరోగ్య సేవలలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే బలాన్ని పెంచుకుంటాం

## సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి

**భీమదేవరపల్లి, జూలై 25(మేజర్ న్యూస్ సూర్య):**



స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే బలాన్ని పెంచుకుంటామని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి అన్నారు. శుక్రవారం భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో సీపీఐ ముఖ్య నాయకుల సమావేశం ఆ పార్టీకి చెందిన కవ్వంపల్లి కిషన్ అధ్యక్షతన జరిగింది. దీనికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు భూసేకరణ తొందరగా పూర్తి చేసి మండల రైతాంగానికి సాగునీరందించాలని, గత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేయడం వల్ల రైతులకు సాగునీరందక పంటలు ఎండిన పరిస్థితి నెలకొందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూసేకరణ చేసి రైతులకు త్వరితగతిన డబ్బులు అందించడంతో పాటు సాగునీరందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ గ్రామాల్లో తమ అభ్యర్థులను నిలిపి ఎక్కువ స్థానాలను గెలిపించేందుకు నాయకులు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించడం అభినందనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం త్వరగా పార్లమెంట్ లో 9వ షెడ్యూల్ చేర్చి అనుమతి ఇచ్చి తమిళనాడు ప్రభుత్వం తరహాలో తెలంగాణ రాష్ట్రానికి కూడా అనుమతి ఇచ్చి బీసీలకు తగిన ప్రాదాన్యత ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆదరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకున్న నిరుపేదలకు డబ్బులు విడుదల చేసి అదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి మంచాల రమాదేవి, ఆదరి రమేష్, టేకుమట్ల కుమారస్వామి, శ్రీనివాస్, కుమార్, ఉమా తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ దారులను ప్రభుత్వం ఆదుకోవాలి



**దామెర:సూర్య(మేజర్ న్యూస్)**

మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ గోవిందు రవికుమార్ మాదిగ అధ్యక్షతన జరిగిన వృద్ధుల,ఒంటరి, బీడీ కార్మిక మహిళల,వికలాంగుల,చేయూత పింఛ న్దారుల గ్రామ కమిటీ సమావేశ కార్యక్రమంలో ఎంఎస్పి అనుబంధ సంఘాల హనుమకొండ ఇన్చార్జి కందుకూరి సోమన్నమాదిగ, ఎంఎస్పి హనుమ కొండ జిల్లా అధ్యక్షులు సురేంద్ర మాదిగ ముఖ్య అతిథిలుగా హాజరైన కార్యక్రమంలో మాట్లాడుతూ ఎన్నికల హామీలలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన పెన్షన్దారులకు పెన్షన్ పెంచి ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని ఇంతవరకు పెంచక పోవడంతో పెన్షన్దారులు ఇబ్బందులు ఎదుర్కొ ంటున్నారని అన్నారు. త్వరలో హనుమకొండ జిల్లా కేంద్రంలో మందకృష్ణ మాదిగ పాల్గొనే చేయూత పెన్షన్ దార్ల జిల్లా సదస్సును విజయవంతం చేయాలన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన వికలాంగుల, వృద్ధుల, వితంతువుల,ఒంటరి మహిళల, చేయూత పెన్షన్ దారుల గ్రామ కమిటి లను ఏర్పాటు చేశారు. పెన్షన్ల సాధన కోసం ఆగస్టు 13వ తేదీన హైదరాబాదులో లక్షలాది మందితో నిర్వహించే వికలాంగుల చేయూత,ఆసరా పెన్షన్ల మహాగర్జన సభను విజయవంతం చేయడానికి హనుమకొండ జిల్లా కేంద్రంలో జరిగే వికలాంగుల చేయూత పెన్షన్దారుల జిల్లా సదస్సు నిర్వహించడం జరుగు తుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ విహెచ్ పేస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ హాజరవుతున్నందున వికలాంగుల చేయూత పింఛన్దారులందరూ ప్రతి గ్రామం నుండి 100 మందికి తగ్గకుండా హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్,కొడకండ్ల శ్రీను గ్రామ కమిటీ బాధ్యులు చేయూత పెన్షన్ దారులు హాజరైనారు.

# కాంగ్రెస్ అంటేనే ప్రజలకు నమ్మకం ఒక ధైర్యం, గాంధీజీ నమ్మిన సత్యం.

**పేద ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం.**
**నియోజకవర్గంలో రూ.500 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నాం.**
**ఇందిరమ్మ ఇండ్ల స్కాంతోనే గత ఎమ్మెల్యే పార్టీ మారాడు.**
**ప్రతి పక్షాల అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలి.**
**డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రాంచందర్ నాయక్.**

**నర్సింహులపేట,జులై25 సూర్య మేజర్ న్యూస్.**

పేద బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి రూ 1.43 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి భూమి పూజ చేశారు. అనంతరం మహబూబాబాద్ నుండి నర్సింహులపేట వయా తొర్రూరు వెళ్ళుటకు నూతన బస్సు సర్వీసును ప్రారంభించారు. శ్రీ వెంకటేశ్వర కళ్యాణ వేదికలో మండల వ్యాప్తంగా మంజూరైన 978 రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అప్పులను తీర్చుకుంటూ ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ కొత్త సంక్షేమ పథకాలను అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో దూసుకు పోతు ందని అన్నారు. కొల్ల గొట్టిన సొమ్ముతో కేసీఆర్ కుటుం బం బాగుపడిందని ఫామ్ కొని లక్షల కోట్లు అక్రమ సంపాదన సంపాది ంచారని అన్నారు. ప్రతి పనులకు బిల్లులు పెండింగ్ పెట్టారని గత ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు. 785 మంది రైతులకు సన్నాలకు రూ 2.14లక్షల బోనస్ వేశా మన్నారుల ఈకార్యక్రమంలో జిల్లా పంచాయతీ రాజ్ అధికారి పోలిక విద్యా సాగర్,తహశీల్దార్ రమేష్ బాబు, ఎంపీడీవో రాధిక,మండల విద్యుత్ అధికారి పాండు నాయక్, పంచాయతీ రాజ్,హౌసింగ్ ఏఈలు కాంగ్రెస్ నాయకులు జినుకల రమేష్, కదుదుల రామకృష్ణ,జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి, దాసరోజు రాజశేఖర్,దస్రు నాయక్, చిర్ర సతీష్,వెన్నం రవీందర్ రెడ్డి,రజనీ కాంత్ రెడ్డి,పొన్నం శ్రీకాంత్,ే ంఖ అనిల్,మహబూబ్ ఖాన్, మైదం మల్లయ్య,తోట సురేష్, నెలకుర్తి చంద్రారెడ్డి,రణధీర్ రెడ్డి,అలువాల యాకన్న,కమటం వెంకన్న,పల్లెల శ్రీనివాసరావు, మార్క్ రమేష్,చల్ల మధు, గాడి పెల్లి శ్రీను, నాగెల్లి ముఖేష్, బేతమల్ల ఉప్పలయ్య,మంచినీళ్ళ రఘు,గౌని యాదగిరి,గుండాల భిక్షం,కాస యాకయ్య, ఇవి దగ్గర గ్రామాల పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# కేజీబీవీ పాఠశాలలో వన మహోత్సవం

**తరిగొప్పుల జూలై 25 మేజర్ న్యూస్ సూర్య**



తరిగొప్పుల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో శుక్రవారం రోజున వన మహోత్సవ కార్య క్రమంలో భాగంగా వంద మొక్కలను నాటారు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ మొక్కలను నాటడం వల్ల పర్యావరణంతో పాటు సకాలంలో వర్షాలు పడతాయని దీంతో సమృద్ధిగా పంటలు పండుతాయి అని మొక్కలు నాటడం వల్ల మనుషులతోపాటు పశు పక్షాలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తవని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో తరిగొప్పుల మండల విద్యాధికారి జానకి కేజీబీవీ పాఠశాల స్పెషలాఫీసర్ సునీత ఉపేంద్ర కవిత స్రవంతి ఉశరాణి సంధ్యారాణి స్వరూప మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవారికి సొంతిల్లు ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం



**రాయపర్తి,జులై 25(మేజర్ న్యూస్ సూర్య):**

రాష్ట్రంలో ప్రతి పేదవానికి సొంతిల్లు ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యమని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తోనే పేద ప్రజల సొంతింటి కల సాకారం అవుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు ఈదుల కంటి రవీందర్ రెడ్డి,టీపీసీసీ మాజి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రానికి చెందిన ఎండి సమీరా-షకీల్ కు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి వారు భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదవారందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తుందని అన్నారు. రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు అందిస్తామన్నారు ప్రభుత్వం సూచించిన నియమాలు అనుసరించి లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. పేదవాడి సొంతింటికలను ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ టిఎం కృష్ణమాచార్యులు,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్,ఆకుల సురేందర్ రావు,మాచర్ల ప్రభాకర్, కాంచనపల్లి వనజరాని చిర్ర మల్లయ్య,ఎండీ అఫ్రోజ్,ఉల్లెంగుల యాదగిరి,మచ్చ నిలయ్య,కుంట రమేష్, పాల్వంచ కోటేశ్వర్,ఎండీ నయీమ్, గారే బిక్షపతి,ఎండీ మహమూద్,గుగులోత్ యాకుబ్,ఎండీ గౌస్ ఖాన్,ఎండీ ఫెరోజ్,రామా నాయక్, పిరని ప్రవీణ్ పాల్గొన్నారు.

# దామర పి హెచ్ సి ఆకస్మిక సందర్శన

**దామెర:సూర్య(మేజర్ న్యూస్)**



శుక్రవారం రోజున జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా సందర్శించడం జరిగినది. సందర్శనలో భాగంగా ఓపిల్యాబ్ ఫార్మసీ, వ్యాక్సిల వివరాలు,వ్యాధి నిరోధక టీకాల వివరాలు,స్టాకులభ్యత గురించి తెలుసుకోవడం జరిగింది. ప్రభుత్వ సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని,ఈగల వలన వచ్చేటువంటి వ్యాధులు,కలుశీత ఆహార పదార్థాల వలన వచ్చేటువంటి వ్యాధుల గురించి వారు చేస్తున్నటువంటి ప్రచారాన్ని చూసి తెలుసుకోవడం జరిగినది. అనంతరం సిస్టర్లు,ఆశా కార్యకర్తలు నిర్వహిస్తున్నటువంటి హెల్త్ క్యాంప్, డ్రైడే మరియు ఫీవర్ సర్వే కార్యక్రమం పరిశీలించడం తోపాటు ప్రజలకు దోమల ద్వారా వచ్చేటువంటి వ్యాధులపై అవగాహన కల్పించాలని జాగ్రత్తలను సూచించడం చాలా మంచిదని ప్రజలకు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో దామెర ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అధికారి డాక్టర్ మహేందర్, హెల్త్ సూపర్వైజర్ శ్రీకాంత్,రవీందర్ కుమార్ సీనియర్ అసిస్టెంట్,హెల్త్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, వనిత ఎ ఎన్ ఎం,ఆశా కార్యకర్తలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది కలజాత బృందం ప్రజలు పాల్గొన్నారు.